


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 196 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 23 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 196 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 23 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# చంద్రబాబే నాకు స్ఫూర్తి

- చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమన్న పవన్
- ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్ష




పెన్ పవర్ డెస్క్:ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని... మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారని చెప్పారు. కూటమికి 21 ఎంపీ స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రం బాగుండాలని చంద్రబాబు కోరుకుంటారని... చంద్రబాబే తనకు స్ఫూర్తి అని... ఆయన స్ఫూర్తితోనే తాను పని చేస్తున్నానని తెలిపారు. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమని... ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులకు పవన్ భూమిపూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పల్లె పండుగ విజయవంతం కావడానికి చంద్రబాబే కారణమని పవన్ కితాబునిచ్చారు. రాయలసీమలో నీటి కష్టాలు ఎక్కువగా ఉండేవని చెప్పారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమలో లేదని అన్నారు. మే నెలలోపు లక్ష 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని... వర్షాల సమయంలో ఈ కుంటలన్నీ నిండితే ఒక టీఎంసీ నీళ్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్టు రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్షించారు.

రాష్ట్రం బాగుండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని... ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు అప్పగించిన శాఖలన్నింటినీ బలోపేతం చేస్తున్నానని చెప్పారు. ఒకేరోజు 13,326 గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామని అన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మంది ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4 వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని... ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగిందని పవన్ వెల్లడించారు. 100 మందికి పైగా జనాభా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామని చెప్పారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీటితో పాటు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.



## ఆర్థిక శాఖపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

- ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఆర్థిక శాఖ స్థితిగతులపై చర్చ
- కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై అధికారులతో సమీక్ష
- కేంద్రం నుంచి నిధులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలన్న చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆర్థిక శాఖలో నెలకొన్న పరిస్థితులపై ఆయన చర్చించారు. కేంద్ర ప్రాయో జిత పథకాలు, కేంద్రం నుంచి రావలసిన నిధులపై అధికారులతో సమీక్షించారు. కేంద్రంలోని వివిధ శాఖల నుంచి రావలసిన నిధులు సత్వరం పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకో వాలని సూచించారు. కేంద్ర పథకాలకు సంబంధించి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించి, నిధులు సకాలంలో విడుదల అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచిం చారు. కేంద్ర పథకాలకు సంబంధించి ఐదు శాఖల నిధులు రా వాల్సి ఉందని అధికారులు తెలియజేశారు. కేంద్రంతో సంప్రదిం పులు

వివరాలు 2లో..

## ఏపీలో కూటమి లేకపోతే జగనే గెలిచేవాడు



పెన్ పవర్ డెస్క్:తన ఎర్రవల్లి ఫాంహౌస్ లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.. ఏపీ రాజకీయాలపై కీలకమైన కామెంట్స్ చేశారు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు లేకుండా ఉండి ఉంటే.. జగనే గెలిచేవాడని.. ఆ మూడు పార్టీలు కలవటం వల్లే చంద్రబా బు గెలిచాడంటూ వ్యాఖ్యానించారు. తెలం గాణలో పొత్తులపై జరుగుతున్న ప్రచా రం.. కార్యకర్తల డౌట్స్ కు క్లారిటీ ఇచ్చా రు కేసీఆర్. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు పొత్తు కుంటాయి అని.. బీజేపీ పార్టీకి బీఆర్ఎస్

వివరాలు 2లో..

## డీలిమిటేషన్ ఇంకా స్టార్ట్ కాలే.. అవన్నీ అపోహలే



పెన్ పవర్ డెస్క్: డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తమిళనాడు రాజధాని చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని.. కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ అపోహలు సృష్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీపై విషం కక్కడమే వారి అజెండా అని దుయ్యబ ట్టారు. కాంగ్రెస్, డీఎంకేపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని.. అందుకే భయంతో బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని అన్నారు. ప్రతిపక్షాలు

వివరాలు 2లో..

## 'మీ ఫ్యాన్స్ నన్ను ర్యాగింగ్ చేశారు '

### ఎంపీ బైరెడ్డి శబరి వ్యాఖ్యలకు పవన్ నవ్వులు



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిమా నులపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎంబీబీఎస్ చదివే రోజుల్లో పవన్ ఫ్యాన్స్ తనను ర్యాగింగ్ చేశారని సరదాగా వ్యాఖ్యానించారు. ఆమె మాటలకు వేదికపైనున్న పవన్ సైతం చిరునవ్వులు చిందించారు. పంట కుంటల భూమి పూజ కోసం డిప్యూటీ

వివరాలు 2లో..

## ప్రధాని మోదీకి జగన్ లేఖ

- డీలిమిటేషన్ ప్రక్రియ గురించి మోదీకి జగన్ లేఖ
- జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలన్న జగన్
- దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని విన్నపం



పెన్ పవర్ డెస్క్:డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. డీలిమిటేషన్ వల్ల ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాలు పెరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ కారణంగా పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల

వివరాలు 2లో..

## గుంటూరు జైలు నుండి విడుదలైన పోసాని కృష్ణమురళి

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన కోర్టు
- రెండు వారాలకు ఒకసారి సీఐడీ కార్యాలయంలో సంతకం చేయాలని ఆదేశం
- పోసానికి జైలు బయట స్వాగతం పలికిన అంబటి రాంబాబు



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళి గుంటూరు జిల్లా కారాగారం నుండి విడుదలయ్యారు. పోసానికి నిన్న కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు వారాలకు ఒకసారి సీఐడీ కార్యాలయంలో సంతకం చేయాలని ఆదేశించింది. జైలు నుంచి బయటకు వచ్చిన పోసానికి వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు

వివరాలు 2లో..

## సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి వస్తుంది

- జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదన్న స్టాలిన్
- మన సమ్మతి లేకుండానే పార్లమెంట్ లో చట్టాల రూపకల్పన జరుగుతుందని వ్యాఖ్య
- కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం మనం పోరాడాల్సి ఉంటుందన్న స్టాలిన్



పెన్ పవర్ డెస్క్:జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రా ష్ట్రాలకు పార్లమెంట్ లో చేసే చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి వస్తుందని చెప్పారు. డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా చెన్నైలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డీలిమి టేషన్ పై నిర్వహించిన ఈ భేటీ చరిత్రలో

వివరాలు 2లో..

## మ్యాచ్ టికెట్ల దందా..

### ఉప్పల్ మెట్రో వద్ద బ్లాక్‌లో అమ్మకం

- నేడు సన్ రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్
- నిమిషాల వ్యవధిలో అమ్ముడుపోయిన టికెట్లు
- డిమాండ్ ఎక్కువగా ఉండడంతో బ్లాక్ లో అమ్ముతున్న యువకుడు



పెన్ పవర్ డెస్క్:ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) లో భాగంగా ఆదివారం ఉప్పల్ స్టేడియంలో సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్ శనివారం ప్రారంభం కాగా ఆదివారం జరిగే రెండో మ్యాచ్ కోసం ఇరు జట్ల అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. స్టేడియంలో ప్రత్యక్షంగా వీక్షించాలని ఆశపడుతున్నారు. ఈ మ్యాచ్ టికెట్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో విక్రయించగా నిమిషాల వ్యవధిలో అమ్ముడయ్యాయి. చాలామంది అభిమానులు టికెట్లు దొరకక నిరాశకు గురయ్యారు. ఈ డిమాండ్ ను సొమ్ముచేసుకునేందుకు టికెట్లు దక్కించుకున్న కొంతమంది కేటుగాళ్లు వాటిని బ్లాక్ లో అమ్ముతున్నారు.

వివరాలు 2లో..

## ఇకపై ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే'



పెన్ పవర్ డెస్క్: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇప్పటివరకు నెలలో మూడో శనివారం మాత్రమే ఉన్న 'నో బ్యాగ్ డే'ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలు చేస్తామన్నారు. ఆ రోజు విద్యార్థులకు క్విజ్‌లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని లోకేశ్ తెలిపారు.

## షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై భిన్న ధృవాలుగా చంద్రబాబు, జగన్

### మందకృష్ణ మాదిగ విమర్శలు

- ఎస్సీ వర్గీకరణపై జగన్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్
- ఆదిమూలపు సురేష్ తో స్క్రిప్ట్ చదివించారని ఆరోపణ
- చంద్రబాబు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని ప్రశంస
- వైసీపీలో మాదిగలకు ప్రాధాన్యత లేదని విమర్శ



పెన్ పవర్ డెస్క్: షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణ అంశంపై తెలుగు దేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డిల మధ్య స్పష్టమైన వైరుధ్యం

వివరాలు 2లో..

## విశాఖ మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమైన కూటమి నేతలు.. కలెక్టర్‌కు వినతి పత్రం



పెన్ పవర్ డెస్క్:విశాఖ (కార్పొరేషన్): విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కూటమి సభ్యులు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు కూటమి నేతలు పీలా శ్రీనివాసరావు, వెలగపూడి, గణబాబు, గండి బాబ్జి, మరికొంత మంది నేతలు శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఇటీవలే వైకాపాకు చెందిన ఆరుగురు కార్పొరేటర్లు తెదేపాలో చేరిన విషయం తెలిసిందే. నాలుగేళ్ల పాటు మేయర్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టకూడదన్న చట్టం అమల్లో ఉండటంతో,

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

## జల్లెడ పట్టి మరీ ఏరేస్తున్నారు...

ఐదు దశాబ్దాలుగా దేశంలో అతి పెద్ద శాంతిభద్రత సమస్యగా కొనసాగిన మావోయిస్టు ఉద్యమం చివరి దశకు చేరుకుందా? అవుననే అనిపిస్తోంది. 2026 మార్చి నాటికి 'మావోయిస్టు రహిత భారత్'గా దేశాన్ని మారుస్తామని గత ఏడాది కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏ ఉద్దేశంతో ప్రకటించారో తెలియదు కానీ అప్పటినుంచి మావోయిస్టులకు స్థావరంగా ఉన్న బస్తర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోస్టులను ఏరివేస్తున్నారు. గురువారం ఒకే రోజు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాం కేర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను కూడా చనిపోయినట్లు చెబుతున్నారు. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మావోస్టుల ఏరివేత ఉధృతమైంది. ఓ నివేదిక ప్రకారం ఈ ఏడాది జనవరి 22 నాటికి 344 మంది మావోస్టులు మృతి చెందగా ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే 283 మంది చనిపోవడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది చోటు చేసుకున్న అతిపెద్ద ఘటనల్లో తాజా ఎన్‌కౌంటర్ రెండోది. గత ఫిబ్రవరి 9న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందా రు. ఈ ఏడాది మూడు నెలల్లోనే దాదాపు 90 మంది నక్సల్స్ మృతి చెం దినట్లు అంచనా. వీరిలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారు. 2026 మార్చి చివరినాటికల్లా దేశాన్ని 'మావోయిస్టు రహిత భా రత్'గా మారుస్తామని అమిత్ షా ప్రకటించడం వెనుక పక్కా ప్రణాళిక ఉ న్నట్లు కనిపిస్తోంది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా మావోయిస్టు ఉద్యమం గణనీయంగా బలహీనమయినట్లు అమిత్ షా చెబుతున్నారు. గత ఏడాది కాలంగా బస్తర్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పౌరులు, భద్రతా జవాన్ల మర ణాలు అతి తక్కువగా ఉన్న మాట వాస్తవమే. అదే సమయంలో పెద్ద సం ఖ్యలో మావోయిస్టు కేడర్, నేతలు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. అయినా ఇంకా కొందరు మాత్రం లొంగి పోవడానికి ఇష్టపడడం లేదని, వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అమిత్ షా అనేక సందర్భాల్లో హెచ్చరించారు. ఒకప్పుడు భద్రతా దళాలు అడుగు పెట్టడానికి భయపడే బస్తర్ ప్రాం తంలో మావోయిస్టు ఉద్యమం అంతిమ దశకు చేరుకోవడానికి కారణాలేమిటి? ప్రభుత్వం అనుసరిస్తున్న మూడంచెల వ్యూహమే దీనికి ప్రధాన కారణం. మావోయిస్టుల హింసను అదుపు చేయడానికి కౌంటర్ టెర్రరి జం దళాల ఆపరేషన్‌ను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు స్థానిక ప్రజలను మావోయిస్టునుంచి దూరం చేయడానికి ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తు న అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం, లొంగిపోయే మావోయిస్టులకు పునరావాసం కల్పించడం ద్వారా వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకు రావడం ఈ వ్యూహంలోని ప్రధాన అంశాలు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజే పీ ప్రభుత్వం స్థానిక ప్రజల హక్కులు, భూమి హక్కులను కాపాడడంపై ప్రధానంగా దృష్టిపెట్టడం దీనికి మరింత బలం చేకూరుస్తోంది. 2014 నుంచి ఇప్పటివరకు ఓ వైపు 1700 మందికి పైగా మావోయిస్టులు హతం కాగా, మరోవైపు 6,487 మందిని అరెస్టు చేయడం జరిగింది. 11,413 మంది లొంగిపోయారు. అయితే మావోయిస్టులు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున ఎన్‌కౌంటర్లు జరగడంపై విమర్శ లు వస్తున్నాయి. ఉద్యమం బలహీనమైనందున మావోయిస్టులతో చర్చలకు ఎందుకు ప్రయత్నించడం లేదన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఇప్పు డు చూపిస్తున్న దూకుడును గమనిస్తే చర్చలకు అవకాశమే లేదని అర్థమవుతుంది. గత పదేళ్లలో మొత్తం 343 మంది మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఇదే భద్రతా బలగాలకు వరంగా మా రింది. నక్సల్స్‌ను టార్గెట్‌గా చేసుకుని ఏరివేస్తున్నారు. ఛత్తీస్ గఢ్‌లోని కాంకేర్, నారాయణ్ పూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. బీనగుండా, పురుష్కోడు అటవీ ప్రాంతంలో ఉత్తర బస్తర్ మాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నారన్న సమాచారంతో బీఎస్ఎఫ్, డీఆర్‌జీ సంయుక్త బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా, డీఆర్‌జీ జవాను ఒకరు వీరమరణం పొందారని ఉన్నతాధికారులు తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలతో పాటు భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు రెండు ప్రాంతాల్లో క్యాంపులను ఏర్పాటు చేసుకొని సమావేశం అయ్యారన్న సమాచారంతో పోలీస్ సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. గురువారం ఉదయం బలగాలకు మావోయిస్టులు ఎదురుపడడంతో ఇరువైపుల నుంచి కాల్పులు కొనసాగాయి. గురువారం మధ్యాహ్నం వరకు కొనసాగిన ఎదురుకాల్పుల్లో ఓ చోట 26 మంది, మరో ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. వెల్లడించారు.

# సొంత దేశంలోనే రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మనం బతకాల్సి వస్తుంది

- మొదటి పేజీ తరువాయి

నిలిచిపో తుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుత జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదని చెప్పారు. పార్లమెంట్ లో మన ప్రాతినిధ్యం తగ్గితే... మన అభిప్రాయాలను వ్యక్తపరిచే బలం తగ్గుతుందని అన్నారు. మన సమ్మతి లేకుండానే చట్టాల రూపకల్పన జరుగుతుందని చెప్పారు. మన ప్రమేయం లేకుండానే తీసుకునే నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాడాల్సి ఉంటుందని చెప్పారు. మన విద్యార్థులు అవకాశాలు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం దెబ్బతింటుందని చెప్పారు. మన సాంప్రదాయాలు ప్రమాదంలో పడతాయని స్టాలిన్ అన్నారు. దేశ జనాభాను తగ్గించాలన్న అప్పటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేయడంతో... దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రస్తుతం తగ్గిపోయిందని స్టాలిన్ చెప్పారు. ఇదే సమయంలో ఉత్తరాదిన కొన్ని రాష్ట్రాల జనాభా భారీగా పెరిగిపోయిందని తెలిపారు. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ రాలేదు సరికదా... ఇప్పుడు మనం రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని చెప్పారు.

## షెడ్యూల్డ్ కులాల వర్గీకరణపై భిన్న ధృవాలుగా చంద్రబాబు, జగన్

- మొదటి పేజీ తరువాయి

ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ అంశంపై వైఎస్సార్సీపీ వైఖరిని జగన్ స్వయంగా వెల్లడించాలని, ఇది సామాజిక న్యాయమా లేక దళితుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమా అనేది తేల్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిన్న అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం జరిగిన అనంతరం వైఎస్సార్సీపీ వైఖరిపై స్పష్టత కొరవడిందని మందకృష్ణ విమర్శించారు. ఈ అంశంపై పార్టీ అధినేత జగన్ స్వయంగా మాట్లాడకుండా మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కుమార్ ద్వారా అభిప్రాయం చెప్పించారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇది మాదిగ సామాజిక వర్గాన్ని కించపరిచేలా ఉందని, పార్టీలో మాలల ఆధిపత్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారనే భావన కలుగుతోందని ఆయన ఆరోపించారు.

చంద్రబాబు నాయుడు 1996 నుంచి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నారని, ఈ విషయంలో ఆయన ఎప్పుడూ వెనక్కి తగ్గలేదని మందకృష్ణ గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రావడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్ కారణమని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల విశ్వరూప మహాసభకు వచ్చి వర్గీకరణకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ ప్రధాని నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, వెంకయ్య నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీలో మాదిగలకు ప్రాధాన్యత లేకుండా పోతోందని, మాలల కోసమే పనిచేసే వారికి పెద్దపీట వేస్తున్నారని మందకృష్ణ ఆరోపించారు. కందుకూరులో వర్గీకరణను వ్యతిరేకించే సభలో పాల్గొన్న వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వడం దీనికి నిదర్శనమని ఆయన అన్నారు. వైసీపీలో ఉన్న మాదిగలు ఎక్కడున్నా వర్గీకరణను కోరుకుంటారని, సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత సంబరాలు చేసుకుంటుంటే, వైసీపీలోని మాదిగలు మాత్రం స్తబ్దతగా ఉన్నారని ఆయన విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తీర్మానం చేయాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు వర్గీకరణ జరగాలని ప్రధానికి లేఖ రాసిన జగన్, ఇప్పుడు ఎందుకు వెనక్కి తగ్గుతున్నారని ఆయన ప్రశ్నించారు. నిండు సభలో చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి దళితుల మధ్య చిచ్చు పెట్టారని జగన్ ఆరోపించడం ఆయన గత వైఖరికి విరుద్ధమని మందకృష్ణ అన్నారు. సుప్రీంకోర్టులో సీనియర్ లాయర్‌ను పెట్టమని కోరితే జగన్ పట్టించుకోలేదని మందకృష్ణ విమర్శించారు. 1996లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాదిగల ఆత్మగౌరవ సభకు వచ్చి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఈ అంశంపై మరింత లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీలో కూటమి లేకపోతే జగనే గెలిచేవాడు

- మొదటి పేజీ తరువాయి

పార్టీ బీ టీం అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న రాద్ధాంతంపై స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

పొత్తులు అన్ని సమయాల్లో కలిసిరావని.. బెల్లం ఉన్న దగ్గరకే ఈగల వస్తాయంటూ వ్యాఖ్యానించారు కేసీఆర్. గత ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ, ఏపీ జగన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అధికారంలో ఉండి ఓడిపోయాయి. ఈ రెండు పార్టీలు ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాయి. తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ, ఏపీలో జగన్ వైసీపీ పార్టీలు సింగిల్ గానే పోటీ చేశాయి.. పొత్తు లేకుండా.. ఈ క్రమంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేయటం ఆసక్తిగా మారాయి.

## ఆ వార్తలు కేవలం ఊహాగానాలు.. లేఖ విడుదల చేసిన జనసేన

### డీలిమిటేషన్ మీటింగ్‌కు జనసేన తరఫున ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం

### ఈ సమావేశంలో జనసేన నుంచి ఎవరు హాజరుకాలేదని పార్టీ స్పష్టీకరణ

### ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా లేఖ విడుదల




చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన డీలిమిటేషన్ మీటింగ్‌కు ఏపీ నుంచి జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం జరుగుతోంది. కానీ, ఈ సమావేశంలో జనసేన తరఫున ఎవరు హాజరుకాలేదు. ఇదే విషయమై జనసేన పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా ఒక లేఖను విడుదల చేసింది. తాము సీఎం స్టాలిన్ నిర్వహించిన డీలిమిటేషన్ మీటింగ్‌కు హాజరైనట్లు వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని ఈ లేఖ ద్వారా స్పష్టం చేసింది. ఈ అఖిలపక్ష సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందిందని, కానీ తాము హాజరు కాలేమని సమాచారం అందించినట్లు పేర్కొంది. వేర్వేరు కూటములుగా ఉన్నందున సమావేశంలో పాల్గొనడం కుదరదని మర్యాదపూర్వకంగా తెలియజేయాలని తమ అధినేత పవన్ కల్యాణ్ సూచన మేరకు వారికి సమాచారం ఇచ్చినట్లు జనసేన పేర్కొంది. ఇక డీలిమిటేషన్ పై వారికి ఒక అభిప్రాయం ఉన్నట్లే, తమకు ఓ విధానం ఉందని, ఈ విషయాన్ని సరైన వేదికపై వెల్లడిస్తామని లేఖలో పేర్కొనడం జరిగింది.

ఇదిలాఉంటే... కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ ను తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 2026 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించడం లేదు. ఇదే విషయమై జాతీయ స్థాయిలో ఉద్యమించేందుకు స్టాలిన్ సిద్ధమవుతున్నారు. ఇందుకోసం దక్షిణాది రాష్ట్రాల ప్రజా ప్రతినిధుల మద్దతు కూడగడుతున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు చెన్నైలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి హాజరైన విషయం తెలిసిందే.

## అచ్చం 'పరుగు' సినిమాలో చూపించినట్టే... ప్రియుడితో వెళుతున్న కూతురిని ఆపేందుకు తండ్రి ప్రయత్నం!

అల్లు అర్జున్ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో 2008లో వచ్చిన 'పరుగు' చిత్రం ఎంత పెద్ద బ్లాక్ బస్టరో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రేమించిన వ్యక్తితో వెళ్లిపోయిన కూతురి కోసం ఓ తండ్రి సాగించిన అన్వేషణ ఈ సినిమాలో చూడొచ్చు. కూతురు కనిపించిన తర్వాత ఇంటికి వచ్చేయయ్మా అని అడిగితే, ఆ కూతురు చెప్పిన సమాధానంతో ఆ తండ్రి దిగ్భ్రాంతికి గురవుతాడు. అది సినిమాలో!

కానీ అచ్చం అలాంటి సీనే రియల్ లైఫ్ లో జరిగింది. తమిళనాడులో జరిగిందీ ఘటన. ప్రేమించిన యువకుడితో వెళ్లిపోతున్న కూతురిని ఆపేందుకు ఆ తండ్రి కాళ్లావేళ్లాపడ్డాడు. అయినా, ఆ అమ్మాయి ప్రియుడితో వెళ్లిపోయింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

### ఆర్థిక శాఖపై ఏపీ ముఖ్యమంత్రి

## చంద్రబాబు సమీక్ష

- మొదటి పేజీ తరువాయి

జరిపి, ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నిధులు రాబట్టాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమీక్షకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ సెక్రటరీ రోనాల్డ్ రోస్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి జగన్ లేఖ

- మొదటి పేజీ తరువాయి

భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుందని... అందుకే జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలని కోరుతున్నామని లేఖలో జగన్ పేర్కొన్నారు. పార్లమెంట్ లో తీసుకునే నిర్ణయాల్లో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలని జగన్ చెప్పారు. అందుకే దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని కోరారు. ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గకుండా డీలిమిటేషన్ కసరత్తు జరగాలని కేంద్రాన్ని కోరుతున్నానని చెప్పారు. మరోవైపు డీలిమిటేషన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జగన్ ఆదేశాల మేరకు ఈ లేఖ సారాంశాన్ని డీఎంకేకు వైవీ సుబ్బారెడ్డి పంపించారు.

### డీలిమిటేషన్ ఇంకా స్టార్ట్ కాలే..

## అవన్నీ అపోహాలే

- మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్లు, డీలిమిటేషన్ పేరిట కుట్ర చేస్తున్నాయని.. ప్రజల మధ్య భావోద్వేగాలు రెచ్చగొడుతున్నాయని నిప్పులు చెరిగారు. సౌత్ ఇండియాపై ప్రధాని మోడీకి ప్రత్యేక ప్రేమ ఉందని.. డీలిమిటేషన్ ద్వారా ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రానికి అన్యాయం జరగదని స్పష్టం చేశారు.

డీలిమిటేషన్?కు వ్యతిరేకంగా తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన శనివారం (మార్చి 22) చెన్నైలో దక్షిణ రాష్ట్రాల అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేరళ సీఎం పినరయి విజయన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పంజాబ్ సీఎం భగంత్ సింగ్ మాన్, కర్నాటక సీఎం సిద్ధరామయ్య, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులు హాజరయ్యారు. మరో 25 ఏళ్ల వరకు డీలిమిటేషన్ చేయవద్దని ఈ సమావేశంలో తీర్మానించారు. ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ చేస్తే.. కుటుంబ నియంత్రణను స్ట్రిక్ట్?గా అమలు చేసిన సౌత్ ఇండియాకు అన్యాయం జరుగుతోందని అన్ని పార్టీలు ముక్తకంఠంతో చెప్పాయి. అలాగే.. నెక్స్ జేఏసీ మీటింగ్?ను తెలంగాణ రాజధాని హైదరాబాద్?లో నిర్వహించాలని ప్రతిపాదించారు.

## మ్యాచ్ టికెట్ల దందా..

- మొదటి పేజీ తరువాయి

టికెట్ల కోసం ఉప్పల్ స్టేడియానికి వచ్చి వెళుతున్న వారికి అధిక ధరలకు అమ్మజూపుతున్నారు. శనివారం ఉప్పల్ మెట్రో వద్ద భరద్వాజ్ అనే యువకుడు బ్లాక్ లో టికెట్లు అమ్ముతున్నాడని సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. భదద్వాజ్ ను అరెస్ట్ చేసి, అతడి వద్ద ఉన్న నాలుగు టికెట్లను స్వాధీనం చేసుకున్నారు. భరద్వాజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 'మీ ఫ్యాన్స్ నన్ను ర్యాగింగ్ చేశారు '

- మొదటి పేజీ తరువాయి

సీఎం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచర్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పవన్ ఎదుట బైరెడ్డి శబరి గతాన్ని గుర్తు చేసుకున్నారు. జన సైనికులు నిజంగా చాలా గట్టివారని పవన్ అన్నారు. వారు తెగించి పని చేసి కూటమికి అఖండ విజయాన్ని అందించారని ఆయన సమాధానం ఇచ్చారు.

### విశాఖ మేయర్‌పై అవిశ్వాసానికి

## సిద్ధమైన కూటమి నేతలు.. కలెక్టర్‌కు వినతి పత్రం

- మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. ఇప్పటివరకు అవిశ్వాసం పెట్టలేదు. మార్చి 18తో నాలుగేళ్ల కాలపరిమితి పూర్తవనున్న నేపథ్యంలో మహా విశాఖ నగర పాలక సంస్థ 'మేయర్' పీఠం దక్కించుకోవడానికి కూటమి నేతలు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు.

## గుంటూరు జైలు నుండి విడుదలైన పోసాని కృష్ణమురళి

- మొదటి పేజీ తరువాయి

స్వాగతం పలికారు. అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయన కారులో ఇంటికి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో గత నెలలో పోసాని అరెస్టయ్యారు. సీఐడీ కోర్టు పోసానికి నిన్న బెయిల్ మంజూరు చేసినప్పటికీ, షూరిటీ సమర్పణలో జాప్యం కావడంతో విడుదల ప్రక్రియ ఆలస్యమైంది. అన్ని ఫార్మాలిటీలు పూర్తి కావడంతో నేడు సాయంత్రం విడుదలయ్యారు.

# ఫారం పాండ్ పనులను ప్రారంభించిన ఎంపీపీ



గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చ్ 22: ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా జీకే వీధి మండలంలో వంచుల పంచాయతీ ఈతల బంధ గ్రామంలో ఎంపీపీ బోయిన కుమారి పారం పాండ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనపల కాసులమ్మ, ఉప సర్పంచ్ శ్రీధర్,ఏపీవో రామ్ ప్రసాద్, కూటమి నాయకులు కొండల రావు, ముర్లకోటి, భూపతి,రఘు వంశీ, వైసిపి నాయకులు గిరిప్రసాద్, వనపల రాజేష్, నరేష్, గంగరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలి !





- పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలి !
- ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి
- రెండు కిలోమీటర్ల పరిధి వరకు ప్రమాద జోన్
- ప్రమాదాలపై తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తూ అందరినీ అప్రమత్తం చేయాలి
- క్రైసిస్ మేనేజ్మెంట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ ,విశాఖపట్టణం, మార్చి 22 :పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలని, తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించి కార్మికులను, ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను, పరిశ్రమల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. తరచూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అక్కడ పని చేసే సిబ్బందికి ప్రమాదాల నుంచి తప్పించుకోవటం ఎలా అనే అంశంపై శిక్షణ ఇప్పటించాలని చెప్పారు. ఆయా కంపెనీల్లో పని చేసే సిబ్బందికి, కార్మికులకు తప్పనిసరిగా భీమా పాలసీ చేయించాలని ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో శనివారం ఉదయం వివిధ విభాగాల అధికారులు, పరిశ్రమల నిర్వాహకులతో కూడిన జిల్లా క్రైసిస్ మేనేజ్మెంట్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. పరిశ్రమల్లో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలపై పలు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రాణ నష్టం లేని విధంగా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, అన్ని చోట్లా ఆటోమెటిక్ అలారం మెకానిజం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, కంపెనీల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెండు కిలోమీటర్ల పరిధి వరకు ప్రమాద జోన్ గా గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా పరిశ్రమల్లో పని చేసే సిబ్బందిని, చుట్టు పక్కల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. కార్మికులకు అన్ని రకాల వసతులు కల్పించాలని, పర్యావరణ హిత విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కంపెనీ యాజమాన్యాలకు కలెక్టర్ సూచించారు. అన్ని చోట్లా ఎమెర్జెన్సీ రెస్పాన్స్ టీంలను నిత్యం అందుబాటులో ఉంచాలని, ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా వ్యవరించాలో తగిన శిక్షణ అందించాలని సూచించారు. కార్మికులు, ప్రజల ప్రాణాల విషయంలో ఎవరూ ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడానికి వీలు లేదని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీల చీఫ్ ఇన్స్పెక్టర్ సురేశ్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, డీఎఫ్వో, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు రైతులు కృషి చేయాలి..

- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపు.



**కురుపాం / గరుగుబిల్లి , పెన్ పవర్, మార్చి 22** :జిల్లాలో ఆయిల్ పామ్ ( పామాయిల్ పంట) సాగుకు రైతులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పిలుపు నిచ్చారు. గరుగుబిల్లి మండలం కొంకడి వరం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల్లో భాగంగా ఆయిల్ ఫామ్స్, మినీ గోకులాలను జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొంకడివరం గ్రామ సర్పంచ్ తనకున్న ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడంపై కలెక్టర్ ఆయనను అభినందించారు. గ్రామ సర్పంచ్ ని ఆదర్శంగా తీసుకొని మిగిలిన రైతులు కూడా ఆయిల్ పామ్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కేవలం వరి పంట మాత్రమే కాకుండా అధిక లాభాలు, దిగుబడి తెచ్చే లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. ముఖ్యంగా ఉద్యానవన పంటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, పామాలిన్, జీడి మొక్కల పెంపకంతో కూడా అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. అలాగే పాడి రైతులను ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని తెలిపారు. పాడి పశువులను ఉంచేందుకు గోకులాల పేరిట షెడ్లను ప్రభుత్వం నిర్మిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం అదే గ్రామంలో నిర్మితమైన గోకులాలను కలెక్టర్ పరిశీలించి, రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ పర్యటనలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారి ఒ.ప్రభాకరరావు, గరుగుబిల్లి మండల తహశీల్దార్ పి.బాల, యంపిడిఓ జి.పైడితల్లి, సర్పంచ్ అల్లు అప్పల నాయుడు, రైతులు, తదితరులు పాల్గొన్నారు..

# ఏజెన్సీలో.వలస కూలీల మరణాలు



**గుమ్మలక్ష్మీపురం 22, మర్చి పెన్ పవర్** : వనకాబడి పంచాయితీ, వండిండి గిరిజన గ్రామంలో శనివారం విషాదం చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళితే, మండంగి. కిరణ్ (25) అనే వ్యక్తి గత నెలరోజుల క్రితం తన స్నేహితులతో రాజమండ్రి పక్కన పాలకొల్లు చేపల చెరువులో బ్రతుకుతెరువు కోసం కూలి పనిలో చేరాడు. అప్పటినుండి ప్రతిరోజు స్నేహితులతో కలిసి చెరువులో చేపలను మేత వేస్తూ రూమ్ కి సక్రమంగా వస్తుండేవాడు. అదేవిధంగా ప్రతిరోజు లాగే శనివారం నాడు తన స్నేహితుడు పువ్వల.సుమన్ తో కలిసి కిరణ్ కూడా చెరువులో చేపలకు మేతవేసేందుకు వెళ్లాడు అదే క్రమంలో చెరువులో ఫ్యాన్ రిపేర్ అవ్వడంతో కిరణ్ అనే వ్యక్తి ఫ్యాన్ రిపేర్ చేసేందుకు చెరువు మధ్యలో ఉండిపోయాడు, సుమన్ అనే వ్యక్తి మేత వేసేసి తిరిగి గట్టుకు చేరుకున్నాడు, కొంత సమయం పోయాక సుమన్ వెనుక దీనికి చూడగా తంతో వెళ్లిన కిరణ్ కనిపించకపోవడంతో ఆందోళన చెంది వెంటనే సుమన్ స్నేహితులకు తెలియజేయగా, స్నేహితులు వచ్చిన తర్వాత అందరు కలిసి చెరువులో దిగి చూడగా కిరణ్ మృతదేహం చెరువు అడుగు భాగంలో లభ్యమయింది. ఈ సంఘటన తెలుసుకున్న స్నేహితులు చెరువు యజమాని దినకర్ ని తెలియజేయడం జరిగింది. వెంటనే యజమాని ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిని తరలించారు, అక్కడ వైద్యాధికారులు కిరణ్ మరణించాడని నిర్ధారించారు. ఇది తెలుసుకున్న స్నేహితులు వెంటనే తన తల్లిదండ్రులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు, మండంగి. శంకరరావు, మండంగి. లక్కమ్మ గ్రామ పెద్దలతో కలిసి పాలకొల్లు సంఘటన స్థలానికి శనివారం బయలుదేరారు.

కిరణ్ కు భార్య, 3 సంవత్సరాలు పాప ఉన్నారు, ఈ ఘటన తెలుసుకుని గ్రామస్తులు బంధువులు ఆందోళనకు గురయ్యారు.

# మేయర్ పై అవిశ్వాస తీర్మానం తప్పదా,,,!?

అవిశ్వాస తీర్మానం పెట్టాలంటూ కలెక్టర్ కు పత్రాలను అందజేసిన కుటమి ప్రజాప్రతినిధులు



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 22:** విశాఖ అవిశ్వాస తీర్మానాన్ని పెట్టాలంటూ కలెక్టర్ కు తీర్మాన పత్రాన్ని అందజేసిన కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు. మేయర్ నాలుగేళ్ల పదవీకాలం పూర్తవడంతో మున్సిపల్ చట్టం ప్రకారం అవిశ్వాస తీర్మానానికి మార్గం సుగమం అయిందా,,,! ప్రస్తుత పరిస్థితి అవుననట్టుగానే ఉన్నాయి.

# దువ్వాడ కు డాక్టరేట్.





**టెక్కలి, పెన్ పవర్, మార్చి 22.** శుక్రవారం హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ లో వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కు అమెరికన్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ సలహాదారుడు మార్క్ బర్న్ చేతుల మీదుగా డే స్ప్రింగ్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ద్వారా దువ్వాడ తన వృత్తి పట్ల అంకితభావం,సమాజం లో విశిష్ట సేవలను గుర్తిస్తూ డాక్టరేట్ ను ప్రదానం చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా (ఐ ఐ ఎఫ్ ఎ) ఇండో ఇజ్రాయల్ ఫ్రెండ్ షిప్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ , డి ఆర్ ఆడమ్ రాజ్ దెక్కపాటి, రెవరెండ్ సాల్మన్ గట్టు, మణిపూర్ నుండి బిషప్ పోతన్, మాజీ ఎంపీ హర్షకుమార్, మున్సిపల్ చైర్మన్ సరస్వతి, మాధురి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ గౌడ్, రాజయ్య గౌడ్,పల్లె వెంకట్ గౌడ్, శంకర్ గౌడ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## యువత సామర్థ్యాన్ని నైపుణ్యంగా మలిచి

# దేశాభివృద్ధికి తోడ్పడే అవకాశాన్ని కల్పించడం గర్వకారణం





విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య సరికొత్త నైపుణ్య శిక్షణ ను అందించడంపై దృష్టి పెట్టింది

దాదాపు 127 మందితో ప్రారంభం కానున్న ఏరో స్పేస్ ట్రైనింగ్ ఎం.పీ.భరత్

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి 22** :బోయింగ్ ఇండియా మరియు లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ఎల్.ఎల్.ఎఫ్ సంయుక్తంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్ రంగంలో శిక్షణ పొందిన మూడవ బ్యాచ్ విద్యార్థులను విజయవంతంగా అభినందించారు. నాల్గవ బ్యా చ్ శిక్షణ పొందుతున్నది, మొత్తం 127 మంది విద్యార్థులు 2025 ఏప్రిల్ నాటికి ఈ ప్రోగ్రామ్‌ను పూర్తి చేయనున్నారు. విశాఖపట్నంలోని ప్రభు త్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో లోక్‌సభ సభ్యులు మతుకుమిల్లి భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ కృష్ణ రావు ఉప సంచాలకుడు ట్రైనింగ్ %ిడ% ప్లేస్ మెంట్, విద్యా శాఖబీ మురళీకృష్ణ గన్నమణి, మేనేజింగ్ డైరెక్టర్, ఫ్లూయెంట్‌గ్రిడ్‌బీప్రవీణా య జ్ఞాంభాట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ %ిడ% సిఎస్ఆర్ లీడర్, బోయింగ్ ఇండియాబీసుధ ప్రియదర్శన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్‌బీ ఇతర బోయింగ్ ఇండియా, ఎల్ఎల్ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.భరత్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రగతిశీల విధానాలను రూపకల్పన చేయడం, అగ్రగామి పరిశ్రమలతో భాగస్వామ్యా లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను,సరికొత్త నైపుణ్య శిక్షణ ను అందించడంపై దృష్టి పెట్టింది.ఈ కార్యక్రమం మన రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలను పెంచడం తో పాటు, ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణ, అధునాతన తయారీ కేంద్రంగా మారుస్తుంది అనే నమ్మకం నాకు ఉంది" అని పేర్కొన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమం విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ శిక్షణ, పరిశ్రమలో అను భవం, మరియు కెరీర్ కౌన్సెలింగ్‌ను అందిస్తుం ది. ముఖ్యంగా ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతోంది. మొదటి రెం డు బ్యాచ్‌లకు 94 శాతం ఉపాధి రేటు సాధించ డం ఈ కార్యక్రమ విజయాన్ని తెలియజేస్తోంది.సలీల్ గుప్తే అధ్యక్షుడు, బోయింగ్ ఇండియా %ిడ% దక్షిణ ఆసియా, మాట్లాడుతూ, "మేము చేసిన తాజా వాణిజ్య మార్కెట్ అంచనా ప్రకారం, వచ్చే 20 ఏళ్లలో దక్షిణాసియాలో 37,000 పైలట్లు, అంతే స్థాయిలో టెక్నీషియన్ల అవసరం ఉంటుంది. ఈ డిమాండ్‌లో 90 శాతం భారత్ నుండే ఉంటుంది. అందుకే ఆంధ్రప్రదేశ్ వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో యువతను నైపుణ్యాలతో సిద్ధం చేయడం ఎంతో అవసరం," అని అన్నారు.ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యా సంచాలకులు ఈ ప్రోగ్రామ్ యొక్క పాఠ్యక్రమా న్ని ప్రాథమిక ప్రావీణ్య శిక్షణలో ఆదర్శంగా గుర్తించారు. ఇందులో సాఫ్ట్ స్కిల్స్, టెక్నికల్ ట్రైనింగ్, మరియు పరిశ్రమ అనుభవం సక్ర మంగా కలపబడడం ద్వారా విద్యార్థుల ఉపాధి అవకాశాలు మరింత మెరుగయ్యాయి.నురియ ఆంసారి, అధ్యక్షురాలు, లెర్నింగ్ లింక్స్ ఫౌండేష న్ మాట్లాడుతూ,2023లో బోయింగ్ తో కలిసి ప్రారంభమైన ఈ యువత నైపుణ్య శిక్షణా కార్య క్రమం, ఏరోస్పేస్ తయారీ రంగానికి యువ ప్రతిభను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు.

# శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ






**గాజువాక: పెన్ పవర్, మార్చి 22:**జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భారీ అన్న ప్రసాదం ముక్కిరల వెంకట శ్రీనివాస్ చక్రవర్తి, ప్రవీణ వారి కుటుంబ సభ్యులు లేఖ, మౌనిక, రమాదేవి వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ ముఖ్య అతిథులు చేతులు మీదుగా నిర్వహించారు .ముఖ్య అతిథులు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటేనని అన్నారు. వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి విదర్శనం ఉంటుందని అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది.తాతాచార్యులు వారి నిర్వహణలో స్వామివారి అలంకరణ జరిగినది. లాభాల దుర్గాప్రసాద్ బృందంచే గీతాలాపన జరిపించారు. ఈ యొక్క కార్యక్రమంలో పెంటకోట రాజు, ఆడారి సూరిబాబు, ఓల్లేటి నూకరాజు ,కె. జానకి, శరగడం సావిత్రమ్మ,నాగమణి,పద్మ, లక్ష్మమ్మ, చిట్టెమ,మంగమ్మ, వరలక్ష్మి,లత,గౌరీ,రామ,కుమారి , పండూరి అరుణ, పండురి సత్యవతి, కె. భవాని,ఏం.ఈశ్వరమ్మ చిన్నమ్మలు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## బిజేపి నాయకులకు నామినేటెడ్ పదవులు - జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాస్, కేఎన్ఆర్



**గాజువాక : పెన్ పవర్, మార్చి 22:**పాతకర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు .ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో గల దేవాదాయ శాఖ ఆలయాల ధర్మకర్తలు మరియు చైర్మన్ల నామినేటెడ్ పదవులు బిజేపికి 5 శాతం కేటాయించడం కోసం నియోజకవర్గంలో ఉన్న సీనియర్ నాయకులందరితో చర్చించి ఆశావహుల తుది జాబితాను తయారుచేసి పార్టీ పెద్దలకు అందజేస్తామని అన్నారు. త్వరలో దేవాదాయ శాఖ తో పాటు,పలు శాఖల నామినేటెడ్ పదవులు ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి అవకాశం కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీనివాస్,గూటూరు శంకరరావు,కట్టా పద్మ,భువనేశ్వరి, యువశ్రీ,నాగేశ్వరరావు,ముసలయ్య,తాతారావు,అనిత,వరలక్ష్మీ, రామాదేవి,రంగనాయకులు,నాగరాజు,సత్తిబాబు,ఆదిలక్ష్మి,రవీంద్ర , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఫండ్ నిధులతో మంజూరైన చెరువు



**హుకుంపేట,పెన్ పవర్ మార్చి 22.**అల్లూరి జిల్లా అరకు నియోజకవర్గం,హుకుంపేట మండలం,పంచాయతీలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఫారం ఫండ్ నిధులతో మంజూరైన చెరువు ఈ క్రమంలో శంకుస్థాపన చేసిన వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి అనిల్ ఈ కార్యక్రమం లో హుకుంపేట వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాంగి అనిల్ హుకుంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కూడ రాజుబాబు హుకుంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకట పూర్ణిమ వీఆర్పీ వంతల రామయ్య పిసా కార్యదర్శి కాసుల గోవింద్ ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

# కాఫీ కార్మికులకు నివాస గృహాలు మరమ్మత్తులు ఏర్పాటు చేయాలి



- త్రాగునీరు మౌలిక వసతులు కల్పించాలి
- సి.పి.ఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర పార్టీ జిల్లా కార్యదర్శి డిమాండ్

**పాడేరు,పెన్ పవర్ మార్చి 22.**అల్లూరి జిల్లా పాడేరు కేద్రంలో కాఫీ కార్మికుల క్వార్టర్స్ లను తక్షణమే ఉన్నత మరమ్మత్తులు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని సి.పి.ఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి 8 నుండి 25 వరకు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర ఈరోజు పాడేరు మండలం మినుములూరు పంచాయతీ పరిధి,కాఫీ కాలనీలో ప్రజా చైతన్య యాత్ర కోనసాగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస కాఫీ కార్మికులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. అనంతరం అప్పలనరస పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కాఫీ కార్మికులకు ఏ.పీ.ఎఫ్.డి.సి నిర్మించిన క్వార్టర్స్ లన్ని మరమ్మత్తుల గురైందని,వర్షం వచ్చినప్పుడు కారిపోతుందని, విషసర్పాలతో రోజు సహాసం చేస్తున్నారని పేర్కొన్నారు.కాఫీ కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని కనీసం త్రాగడానికి మంచినీరు కూడా అందించడం లేదని పేర్కొన్నారు.పంచాయితి నిధులతో బోర్ వేశారని,వాటిని మాత్రం కార్మికులు ప్రతి నెల డబ్బులు ఎత్తుకొని విద్యుత్ చార్జీల చెల్లిస్తున్నారు అన్నారు.ఎన్నో ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్న కాపీ కార్మికులకు నూతనంగా నివాస గృహాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.కాపీ కార్మికులకు పెరిగిన ధరలు అనుగుణంగా కూలి సొమ్ము చెల్లించలేదని, కాఫీ బోర్డులో పని చేస్తున్న కాపీ కార్మికులకు రోజుకు 342/- రూపాయలు చెల్లిస్తుంటే ఏపీ అటవీ శాఖ మాత్రం కార్మికులకు మాత్రం కేవలం 321/- రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని కాపీ కార్మికుల పనిలో వ్యత్యాసం లేదని,కానీ ఏ.పీ అటవీ శాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కాపీ కార్మికులతో వెట్టి చాకిరి చేసిస్తున్నారని ఆరోపించారు.కూలి రేట్లు పెంచుతామని హామీ ఇచ్చిన యాజమాన్యం నేటికీ పెంచలేదన్నారు.క్షేత్రస్థాయిలో కాపీ ఫీల్డ్ అసిస్టెంట్లు,మేస్త్రిలు నియమిస్తామని చర్చ సందర్భంగా హామీ ఇచ్చిన అధికారులు ఆరు నెలల కావస్తున్న కనీసం స్పందించడం లేదన్నారు.ఏ.పీ ఎఫ్.డి.సి కార్మికుల మంచి చెడ్డ పట్టించుకోవడంలేదని, అలాగే మినుములూరు పంచాయతీ కూడా ఏ.పీ అటవీ శాఖ మీద నెట్టేసి చేతులు దులుపుకున్నారు.
అటవీ శాఖ తీవ్రమైన నిర్లక్ష్యం గురి చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం మండల కార్యదర్శి ఎల్. సుందర్రావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వంతల దాసు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పి 4 పై గ్రామసభ ద్వారా అవగాహన

- మధ్యతరగతి,దిగువ మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా పి 4 విధానం
- జీవీఎంసీ ఏపీడి శ్రీరాములు



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 22:** పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్ పద్ధతిలో మధ్యతరగతి,దిగువ మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కోసం వారి ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే దిశగా,,, వారి ఆర్థిక స్థితిగతులు జీవనశైలిని పరిగణాలోతీసుకొని వారి సంక్షేమం కోసం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తొమ్మిదవ వార్డు టిడిపి సమన్వయకర్త బుడుమూరు గోవింద్ అన్నారు.జీవీఎంసీ యుసిడి ఎపిడి శ్రీరాములు ఆధ్వర్యంలో నిధించిన కార్యక్రమంలో తొమ్మిదో వార్డ్ 27 వ సచివాలయంలో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు,గ్రామ పెద్దలు స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ సభ్యులు బాదర బాలరాజు. కార్యదర్శి గెడ్డవలస వెంకట్రావు.ఒమ్మిరాజు కందులుదుర్గ.చాగంటి లక్ష్మి. నల్లాపెద్ద.సచివాలయం సిబ్బంది ఊర్మిల.రమ్య. వెంకటేష్.రవీంద్ర.శ్రీకాంత్. గ్రామ పెద్దలు. మహిళలు పాల్గొన్నారు.
సచివాలయం నెంబర్ 27 లో %ూూణ% శ్రీ రాములు గారి ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా 9 వా వార్డ్ ఇంచార్జి బుడుమూరి గోవింద్ గారు విచ్చేసి సచివాలయం సిబ్బందితో, గ్రామ పెద్దలతో డ్వాక్రా గ్రూప్ మహిళలు మరియు ప్రజలకు అవగాహనా అందించారు. %ూ%4 పద్దతిలో యి కార్యక్రమం ముందుకు వెళుతుందని %ూ%4 అంటే (పబ్లిక్ ప్రవేట్ పీపుల్ పార్టీస్పెక్షన్ ) ప్రజలనుండి ప్రజలకు ఉపయోగపడే అంశాలు. దరిద్ర రేఖ కు దిగువన ఉన్న వారికీ మరియు మధ్యతరగతి కుటుంబాల నుండి వారి జీవన శైలిని పరిగణలోకి తీస్సుకొని వారికీ ఉపయోగ పడే కార్యక్రమలు కూటమి ప్రభుత్వం తీసుకోని నడిపిస్తుందని 9 వా వార్డ్ ఇంచార్జి బుడుమూరి గోవింద్ గారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, వార్డ్ ప్రధానకార్యదర్శి గెడ్డవలస వెంకట్రావు, 49 వ బూత్ ఇంచార్జి ఒమ్మి రాజు, సీనియర్ నాయకులు కందుల దుర్గ, చాగంటి లక్ష్మి నల్ల పెద్ద, సచివాలయం సిబ్బంది ఊర్మిళ, రమ్య, వెంకటేష్, రవీంద్ర, శ్రీకాంత్, వెంకటేష్ గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళలు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# 74వ వార్డు లో మెగా రక్తదానం శిబిరం





**గాజువాక:పెన్ పవర్, మార్చి 23:**అర్క ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ మరియు బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో పెంటకోట యుగంధర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వందే భారత్ బ్లెడ్ సెంటర్ సౌజన్యంతో రక్తదానం శిబిరం దయాళ్ నగర్ గ్రామంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి విచ్చేసి రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదానం చేశారు, వంశి రెడ్డి మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు కృషి చేస్తు మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువతకి ఎల్లప్పుడూ నా ప్రోత్సాహం ఉంటుంది అని తెలియజేస్తూ, రక్తదానం చేయండి ప్రాణలు కాపాడండి అని నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమం నిర్వహించిన యువతని అభినందించారు ఈ కార్యక్రమంలో వినోద్ బాలు, అనపర్తి త్రీనాధ్, భీశెట్టి పవన్ కుమార్, ఆడారి బాలశ్రీను. మరియు బుద్దా నాగేశ్వరరావు, భీశెట్టి శ్రీను, భీశెట్టి గణేష్, అమ్మతల్లినాయుడు, పెంటకోట సోమినాయడు, శరగడం నగేష్ ,ఆడారి అప్పారావు, బుద్దా గంగేశ్వరరావు, మరియు అర్క ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, దయాల్ నగర్ యువత పాల్గొన్నారు

## బోల్తా పడిన గంజాయి వాహనం.

**డుంబ్రిగుడ-పెన్ పవర్ మార్చి 22::** మైదాన ప్రాంతానికి గుట్టుచప్పుడు కాకుండా గంజాయితో వెళ్తున్న ఇన్నోవా వాహనం అరుకు సమీపంలోని జాతీయ రహదారికి ఆనుకుని అరకు-పాడేరు ప్రధాన రహదారిలో శనివారం బోల్తా పడింది. స్థానిక పోలీసుల వివరాల ప్రకారం స్థానికుల సమాచారంతో సంఘటన స్థలంలో పోలీసులు చేరుకున్నారు. పొక్లెయిన్ తో వాహన అద్దాలను పగలగొట్టారు. వాహహనంలో గంజాయి బయట పడింది. ఇన్నోవాలో ప్రయాణిస్తున్న నిందితులు సంఘటన స్థలం నుంచి పరారయ్యారు. వాహనాన్ని పోలీసు స్టేషన్కు తరలించి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి 280 కేజీలు ఉంటుందని స్థానిక స్టేషన్ రైటర్ ధర్మేంద్ర తెలిపారు.

# అల్లం మిరియాలు పండించే రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు కల్పించిన ఎఫర్ట్ సంస్థ





**హుకుంపేట,పెన్ పవర్ మార్చి 22.**అల్లూరి జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో అల్లం మిరియాలు పండించే రైతులకు ఎఫర్ట్ సంస్థ హుకుంపేట వెలుగు కార్యాలయంలో మార్చి 22న ప్రత్యేక సదస్సును నిర్వహించింది. అధిక దిగుబడి ఎలా పొందాలి శాస్త్రీయ పద్ధతిలో పంటలు ఏ విధంగా పండించాలి. అనే పలు అంశాల పై సదస్సును నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు ద్వారా వచ్చే నిధులను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి. ఎలా పొందాలి. అనే అంశాలను రైతులకు క్షుణంగా తెలియజేశారు.అల్లం పసుపు మిరియాలు కాఫీ వంటి వివిధ రకాల పంటలు పండించడం ద్వారా రైతులు అధిక లాభం పొందవచ్చని తెలియజేశారు.
శంకర్ డిజిటల్ గ్రీన్ ఫీల్డ్ ఆఫీసర్ కోటేశ్వరరావు, ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు.చక్రధర్ డి.డి.ఎం.నాబార్డ్,అల్లూరి జిల్లా అధికారి ఉద్యానవన పరిశోధన శాస్త్రవేత్త శెట్టి బిందు,ఐ.బి.ఎన్.ఎఫ్ భాస్కర్, అల్లూరి జిల్లా అధికారి డాట్ సెంటర్ జిల్లా అధికారి ప్రదీప్, స్పైసెస్ బోర్డ్ సీనియర్ ఫీల్డ్ జిల్లా అధికారి కళ్యాణి, ఉద్యానవన పరిశోధన టెక్నికల్ అసిస్టెంట్ ప్రియాంక, వ్యవసాయ అధికారి, అగ్రికల్చర్ జిల్లా అధికారి, మీనా తస్మిన్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండలంలో ఆశీల పాటలు-ఎంపీడీవో శ్రీనివాసరావు.





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 22:** చింతపల్లి మేజర్ పంచాయతీ, ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాస్ , గ్రామ సర్పంచ్ దురియా పుష్పలత , పంచాయతీ సెక్రెటరీ శ్రీధర్ సమక్షంలో ఆశీలు పాట జరిగింది ఐదుగురు సభ్యులు పోటీ పడగా రెండు లక్షల అరవై వేల రూపాయలకు వసపరి హంసరాజు పాట కైవసం చేసుకున్నారు లోతుగడ్డ జంక్షన్ వారపు సంత ఆశీల పాటను పెద్దగడ్డ వంగసారి కోమల బంధ గ్రామానికి చెందిన గేమ్మెలి కృష్ణ కైవసం చేసుకున్నాడని ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు అన్నారు. ఆ పంచాయతీ సర్పంచ్ సమిడి గోపాల్, కార్యదర్శి బి లక్ష్మి కుమారి ల సమక్షంలో నిర్వహించిన ఆశీల పాట ఇరువురి పోటీ పడగా పంచాయతీ వారి పాట రూ. 83 వేలుగా నిర్ణయించడంతో పోటీదారులు ఇరువురు ఆశీల పాటను దక్కించుకునేందుకు పోటీపడ్డారు. దీంతో సమయం మించి పోయేటప్పటికి గేమ్మెలి కృష్ణ పాటను కైవసం చేసుకున్నాడు. దీంతో ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ గోపాల్, కార్యదర్శి లక్ష్మి కుమారి చేతుల మీదుగా కృష్ణకు ఆశీల పాట ధ్రువపత్రం అందజేశారు. ఆశీల పాట కార్యక్రమంలో పంచాయితీ ప్రజల పాల్గొన్నారు.

# కించుమండల ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే తనిఖీలు.





- విద్యార్థుల మెనూ విషయంలో ఆలసత్వ చేయ్యావద్దు.
- ప్రైమరి పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడి.

**డుంబ్రిగుడ: పెన్ పవర్ మార్చి 22:** మండలంలోని కించుమండ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులతో మమేకంమై విద్యాభోదనపై ఆరా తీసారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సమస్యలు అడిగి తెలసుకొని, పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. రోజు వారి ఆహార పట్టికను పరిశీలించి మెనూ సక్రమంగా అమలుపరచలని ఎమ్మెల్యే ఉపాధ్యాయులకు సూచించారు. సంతృప్తికరమై భోజనం ఉండటంతో ప్రతి రోజు ఇలాగే విద్యార్థులకు మెనూ అమలు
చేయాలని అన్నారు. విద్యార్థుల చదువు, భోజన ఇతర వసతులపై అలసత్వంగా ఉంటే సహించేది
లేదని పేర్కొన్నారు. కించుమండ పాఠశాల కాంప్లెక్స్ పరిధి ప్రైమరి పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని తన దృష్టికి వచ్చిందని అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది సమయపాలనా
పాటిండటంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు.
అనంతరం గౌలి, వసబంద గ్రామాల నుంచి విద్యార్థులు
కించుమండల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్నారని ఆయా గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకు తెలపడంతో రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే అప్పటికప్పుడు ట్రైబల్ వెల్ఫేర్ జేఈతో ఫోన్లో మాట్లాడి ఆరోడ్డు సెంక్షన్ అయ్యిందని త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తమని తెలిపారు. కించుమండల ఆశ్రమ పాఠశాలలో డైలీ వైజ్ కూలీలుగా పనిచేస్తున్న చంద్రమ్మకు జీతాలు రెండు నెలలుగా రావడం లేదని ఆందోళనతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అప్పటికప్పుడు స్పందించిన ఎమ్మెల్యే ఏటీడబ్ల్యూవో మల్లికార్జునరావుతో మాట్లాడి రెండు నెలల జీతాలు త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చంద్రమ్మను కించుమండ పాఠశాలలోనే కొనసాగించే విధంగా ఎటీడబ్ల్యూవోకు సూచించారు.

అనంతరం కించుమండల ప్రైమరి పాఠశాలను సందర్శించి పాఠశాల రికార్డులను తనిఖీ నిర్వహించారు. విద్యార్థులతో చదివిస్తు బాల్య దశనుంచి చదువుకు విద్యార్థులు చూరుకుగా ఉండలని ఈపాఠశాల విద్యార్థులు బాగ చదువుతున్నారని వారిని అభినందించారు.

ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.గెన్ను, రాంబాబు, శెట్టి.సూరిబాబు, కిల్లో. అప్పలరాజు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్ సారాధ్యంలో పి4 గ్రామసభ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 22**:మండలంలో దామనపల్లి పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ అధ్యక్షతన పి పోర్ సర్వేలో అభ్యంతరాల నివృత్తి కొరకు గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభలో గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు పాల్గొని గృహ నిర్మాణదారులకు ప్రభుత్వం పెంచిన అదనపు సాయం కొరకు సర్వే చేయించుకోవాలని తెలిపారు. మరియు ఆవాస్ 2.0 సర్వే చేయించుకొని వారు మార్చి నెల చివరి నాటికి సర్వే చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శివ నాగలక్ష్మి, పేసా కార్యదర్శి చంటిబాబు,గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ చిట్టి పడాల్,డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ పాత్రుడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యుగంధర్, వెటర్నరీ అసిస్టెంట్ బాలయ్య, వీఆర్పీలు వివేకానంద దొర, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మరింత చేరువుగా పి 4 విధానం



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం.మార్చి22:**పి 4 విధివిధానాలను గ్రామసభల ద్వారా చేరువ చేసేందుకు నడుము బిగించిన ప్రభుత్వం.11వ వార్డ్ 16వ సచివాలయం వద్ద శనివారం డిఇఈ అప్పారావు,సీఈవో అరుణ్ కుమార్.ఆధ్వర్యంలో పి 4 గ్రామసదస్సు ను నిర్వహించారు.సదస్సులో పేదరిక నిర్మూలన కార్యక్రమంపై ప్రజలకు అవగాహనకల్పన, పి4 యొక్క విధి విధానాలను తెలియజేశారు.కార్యక్రమంలో 11వ వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు,పేపర్ నాయుడు, ఎం.కృష్ణంరాజు.మూది అప్పారావు,11వ వార్డు సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు,

# వెలుగులో జరుగుతున్న అవినీతిపై నిలదీసిన సభ్యులు.



**డుంబ్రిగుడ పెన్ పవర్ మార్చి 22:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ బి ఈశ్వరి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెలుగు శాఖలో జరిగిన అవినీతిపై సభ్యులు వెలుగు ఏపీఎం ను నిలదీశారు. గసభ పంచాయతీ అద్రగుడ ,లోగిలి, మొర్రిగూడ, జంగిడివలస గ్రామాల్లోని డ్వాక్రా సభ్యులు పొదుపు చెల్లించిన డబ్బులను సీసీలు జమ చేయకుండా కాజేసారని ఆ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత నిలదీశారు. గసభ పంచాయితీలో నాడు నేడు రెండవ పేజ్ ద్వారా మంజూరైన జంగిడి వలస , గౌంధివలస , సిమిలిగూడ పాఠశాల భవనాలు అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారంటూ ఎంఈఓ ను సుందర్రావును సర్పంచ్ సునీత ప్రశ్నించారు. తక్షణమే పనులు పూర్తి చేయాలని లేనిపక్షంలో వచ్చే సర్వసభ్య సమావేశంలో మళ్లీ నిలదీయాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. డ్వాక్రా సభ్యులు చెల్లించిన డబ్బులకు రిసిప్టులు కూడా వెలుగు సిబ్బంది ఇవ్వడం లేదంటూ లైగండ, ఖంద్రుం పంచాయతీ సర్పంచులు కె హరి, ఎంపిటిసి నిలదీశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఐసిడిఎస్, వైద్య శాఖ మెడికల్ క్యాంపుల్లో, ఇతర శాఖలు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజాప్రతినిధులకు భాగస్వామ్యం చేయాలని గత సమావేశంలో చర్చించిన ఎందుకు భాగస్వామ్యం చేయడం లేదంటూ సభ్యులు ముక్తకంఠంతో అధికారులను నిలదీశారు. ఇకనుంచి అయినా పనితీరు మార్చుకుని స్థానిక ప్రజాప్రతినిధులకు భాగస్వామ్యం చేసుకుని ముందుకు వెళ్లాలని వారు అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిహెచ్ జానకమ్మ,ఎంపీడీవో ప్రేమ్ సాగర్, వైస్ ఎంపీపీలు ఎస్ ఆనంద్, పి లలిత, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పీసా శిక్షణా తరగతులు



**కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 22:**మండలంలోని నూతనంగా ఎన్నికైన పీసా ఉపాధ్యక్ష,కార్యదర్శులను కలుపుకుని మండలంలోని పీసా గ్రామ కమిటీలపై అవగాహన కార్యక్రమం ఈ నెల 15వ తేదీ నుంచి 22 వరకు పీసా శిక్షణా తరగతులు నిర్వహించటం జరిగిందని మండల ఈఓపిఆర్ డి,ఇంచార్జ్ యంపిడీఓ నరసింహరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసా ఉపాధ్యక్షలు,కార్యదర్శులు అలాగే ప్రజా ప్రతినిధులు,గ్రామ పంచాయితీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది, గ్రామ సమాఖ్య సభ్యులు ప్రతి రోజు పాల్గొన్నారని అదేవిధంగా స్వయం సహాయ సంఘ సభ్యులు వెలుగు ఏపియం భానుమతి ఆధ్వర్యంలో 972 మంది శిక్షణ పొందారని అలాగే పైన పేర్కొన్న వారితో కలిపి సుమారు 1200 మంది పీసా శిక్షణా తరగతులలో పాల్గొన్నారని కుక్కునూరు మండల ఈఓపిఆర్ డి నరసింహారావు తెలిపారు.శిక్షణ పూర్తీ అయిన వారికి సర్టిఫికెట్స్ అందించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ప్రసాద్,ధర్మ గోవింద్,ఏపీఓ హరి మాధవరావు,వెలుగు ఏపియం భానుమతి,స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన పి4 గ్రామసభ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 22:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన పి ఫోర్ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఫి పోర్ సర్వేలోని అంశాలను వివరించారు. మరియు గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన అదనపు సాయం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనపల కాసులమ్మతోపాటు, ఎంపీటీసీ జోరంగి సరస్వతి, పంచాయితీ సెక్రెటరీ శివ, వీఆర్వో పాతును అచ్చిబాబు, కూటమి నాయకులు కొండల రావు, పీసా కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

- మార్పులు, చేర్పులకు ఆధార్ 0-5 సం, పిల్లలకు
- చింతపల్లి-3 సచివాలయం వీఆర్వో విష్ణు.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 22 :**-మండల కేంద్రంలోని చింతపల్లి-3 సచివాలయలం కేంద్రంలో శనివారం వీఆర్వో చల్లంగి విష్ణు, డిజిటల్ అసిస్టెంట్ బెరా సింహాచలం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధార్ కార్డులో ఏర్పడిన అక్షర దోషాలను తొలగించేందుకు ఉపయోగపడడమే గాక, సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం అందించేందుకు ఆ శాఖ అధికారులు ఆధార్ కార్డులు తీసుకు రావాలని తల్లిదండ్రులకు సూచించడంతో ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో ఆధార్ కార్డులలోని తప్పొప్పులను మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఉపయోగపడడంతో పాటు చిన్నారుల, తల్లిదండ్రుల పాత ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకునేందుకు ఇబ్బందులు తొలగిపోనున్నాయని వారు తెలిపారు. ఈ ఆధార్ కేంద్రం మరో వారం రోజులు పాటు చింతపల్లి-3 సచివాలయం కేంద్రంలో ఉంటుందని చింతపల్లి పంచాయతీ తో పాటు ఇతర గ్రామాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ లబ్ధిదారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆధార్ నిర్వాహకుడు సుభాష్ ఉన్నారు.

# మందులు వాడండి క్షయ వ్యాధి దూరం పెట్టండి




కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివప్రసాద్.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 22 :**-ప్రపంచ క్షయవ్యాధిని పురస్కరించుకొని చింతపల్లి మండలం కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి కోరుకొండ వై జంక్షన్ వరకు
క్షయ వ్యాధి పట్ల రోగులు భయం వీడి, ధైర్యంగా మందులు వాడి క్షయ వ్యాధిని దూరం చేయాలని కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లకే శివప్రసాద్ అన్నారు. శనివారం క్షయ వ్యాధి సూపర్వైజర్ ప్రసాద్ ఆధ్వర్యంలో వరకు క్షయ వ్యాధి అంటే భయం వద్దు, అందరి పంతం, టీబి నిర్మలించడమే పంతం, రెండు వారాల దగ్గ టీబి వ్యాధి కావచ్చు అని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి వైద్యాధికారి మాట్లాడుతూ అప్పుడే జన్మించిన శిశువులకు బిసిజి టీకాలు వేయడం వలన పిల్లలకు క్షయ వ్యధి రాకుండా నిరోధించడానికి ఉపయోగపడుతుందన్నారు. క్షయ వ్యాధి సోకిన వారికి పూర్తిస్థాయిలో మందులు వాడడం వలన వ్యాధి వ్యాప్తి చెందకుండా నివారించవచ్చునన్నారు. వైద్యాధికారులు సూచించిన మందులన్నీ క్రమం తప్పకుండా వాడాలన్నారు. క్షయ వ్యాధి రోగులతో సంగీత సంబంధాలకు దూరంగా ఉండాలని, క్షయ వ్యాధి రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటకి రుణాలు అడ్డు పెట్టుకోవాలన్నారు. క్షయ వ్యాధి రోగి నివాసముండే ప్రదేశంలో వెలుతురు, గాలిన ప్రసరణ ఉండేలా చూసుకోవాలి, క్షయ వ్యాధి రోగి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవాలి, రోగనిరోధక శక్తిని పెంచే ఆహారం తీసుకోవాల్సినా జాగ్రత్తలు పాటించాలని, క్షయా వ్యాధి నిర్ధారణ చికిత్స ఉచిత సౌకర్యాలు కల్పించబడినన్నారు. ప్రజలు మద్యపానం ధూమపానానికి దూరంగా ఉంటే క్షయా వ్యాధి సోకే అవకాశం ఉండదన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పుడు మస్తర్లు వేసిన ఫీల్డ్ అసిస్టెంటుల పై చర్యలు..

డ్వామాపిడి ఆర్.పూర్ణిమ దేవి



**నాతవరం, పెన్ పవర్, మార్చి 22:** పనికి రాకుండా తప్పుడు మచ్చర్ల వేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు తీసుకుంటామని డ్వామా పిడి ఆర్.పూర్ణిమా దేవి అన్నారు.శనివారం మండల కేంద్రంలో 2023-2024 ఆర్థిక సంవత్సరం జాతీయ ఉపాధి హామీ పథకం 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికలో పిడి మాట్లాడుతూ తప్పుడు మస్తార్లు వేసిన వలసంపేట, వైబి అగ్రహారం,ఫీల్డ్ అసిస్టెంట్ల అభియోగాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లాలో 646 పంచాయితీల్లో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో కోటి 20 లక్షల రూపాయలు పనులు లక్ష్యమని మండలంలో 17 గోకులం షెడ్లు నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాది హామి విజిలెన్స్ అధికారి సిహెచ్ నిర్మలాదేవి,మండల పరిషత్ ఏవో పార్థసారథి,మండల పరిషత్ అధ్యక్షులు సాగిన లక్ష్మణమూర్తి,తాండవ జలాశయం చైర్మన్ కరక సత్యనారాయణ,మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,మాజీ ఎంపీపీలు,పారుపల్లి కొండబాబు,సింగంపల్లి సన్యాసి దేముడు,ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య,బైన మురళి, ఏపీవో చిన్నారావు,హౌసింగ్ ఏఈ ఏ జోగారావు, స్టేట్ రిసోర్స్ పర్సన్,జిల్లా రిసోర్స్ పర్సన్ ఉపాధి హామీ సిబ్బంది మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 22:** అల్లూరి జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు దినేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో నిర్వహించే రక్తదాన శిబిరంలో భాగంగా శనివారం చింతపల్లి డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయభారతి ప్రారంభించి ఆమె కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు అపోహలు విడనాడి రక్తదానం చేసి ప్రాణాపాయంలో ఉన్నవారికి ప్రాణదాతలు కావాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో 52 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు, జిల్లా వైస్ చైర్మన్ గంగరాజు, కార్యదర్శి గౌరీ శంకర్ కోశాధికారి సూర్యారావు, సభ్యులు ప్రసాద్ నాయుడు, డాక్టర్ రాఘవేంద్రరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిన్న,సన్నకారు రైతులకు, స్వయంసహాయక సంఘాల సభ్యులకు పేదరిక నిర్మూలనకు పి-4 విధానం దోహదం

**అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**






**విశాఖ దక్షిణం, పెన్ పవర్ మార్చి 22 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి-4 పబ్లిక్, ప్రయి వేటు, పీపుల్స్, పార్ట్నర్ షిప్ విధానం పేదరిక నిర్మూలనకు దోహదపడుతుందని, అధికారులు దానిపై ప్రత్యేక శ్రద్ధ వహించి లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధి ర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ రైతు సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, వ్యాపార సంఘాల ప్రతినిధులు, అధికారులతో కలిసి శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పి-4 విధానం ద్వారా పేద రిక నిర్మూలన సాధ్యపడుతుందని, అందరూ దీని ఆవశ్యకతను తెలుసుకొని భాగస్వామ్యం కావాలని సూచించారు. చిన్న, సన్నకారు రైతులకు, స్వయంసహాయక సంఘాల సభ్యు లకు, చిన్నచిన్న వ్యాపారాలు నిర్వహించుకునే వారికి, ఔత్సాహికులకు ఈ విధానం ద్వారా తగిన సాయం అందుతుందని పేర్కొన్నారు. ఆయా వర్గాల సలహాలు, సూచనలు పరిగణ నలోకి తీసుకొని యంత్రాంగం తరఫు నుంచి మరింత సాయం అందిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఔత్సాహికులను గుర్తించి దానికి తగ్గ చర్యలు చేపట్టాలని సమా వేశంలో భాగంగా ఆదేశించారు. రైతులకు సకా లంలో సలహాలు అందించాలని, క్లిష్టమైన పరిస్థి తుల్లో వారికి అండగా నిలవాలని చెప్పారు. మత్స్యకారులకు పూర్తిస్థాయి సహకారం అం దించాలని, వారి ఉత్పత్తులను అమ్ముకునేం దుకు సదుపాయం కల్పించాలని, చేపల వేటలో వినియోగించే పాత వలల సేకరణకు హార్బర్ ప్రాంతంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. సమా వేశంలో భాగంగా రైతు సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయ సంఘాల మహిళలు, మత్స్య కార మహిళలు, వీధి వ్యాపారాలు, ఇతర స్వయం ఉపాధి కార్యక్రమాలు నిర్వహించుకునే వారు పలు అంశాలపై సలహాలు, సూచనలు అందజేశారు. అధికారుల ద్వారా వారి సందే హాలను నివృత్తి చేసుకున్నారు.సమావేశంలో సీపీవో శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, సచివాలయాల కోఆర్డినేటర్ ఉషారాణి, వ్యవ సాయ అధికారి అప్పలస్వామి, మత్స్యశాఖ జేడీ లక్ష్మణ రావు, పరిశ్రమల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాముడి చలవతో స్వదేశానికి మృతదేహం





**సంతబొమ్మాలి, పెన్ పవర్, మార్చి 22.**సౌదీ అరేబియాలో గత నెల 23 న సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీ ఎం మరువాడ గ్రామానికి చెందిన కొవిరి రామారావు (47) చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే. మృతదేహం స్వగ్రామానికి శనివారం చేరుకుంది. ఉపాధి కోసం సౌదీ అరేబియా వెళ్లి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. అతను మృతదేహం స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పార్లమెంటేరిన్ సెక్రటరీ నౌపడా సత్యనారాయణ చొరవతో స్వగ్రామానికి రప్పించడానికి చాలా కృషి చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆదేశాలతో విశాఖ విమానాశ్రయం నుంచి ప్రత్యేకమైన అంబులెన్స్ ద్వారా స్వగ్రామానికి స్థానిక సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు ద్వారా తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.

# యువత బెట్టింగుల తో జీవితాలు నాశనం

- ఆన్లైను బెట్టింగు యాప్లతో ఆర్థికంగా నష్టపోవ డం
- సాఫీ గా సాగిపోతున్న జీవితాలను నాశనం చేస్తాయి
- అప్పులపాలవడం తప్పదన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- బెట్టింగులతో సమయం వృధా చేసుకోకుండా
- ఉన్నతస్థాయికి చేరేందుకు సమయాన్ని విని యోగించాలి అని పిలుపు నిచ్చిన
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం మార్చి 22 :**ఎవరైనా బెట్టింగులకు పాల్పడుతున్నట్లుయితే సమాచారాన్ని డయల్ 112/100, 912110 9483 కు అందించాలన్న జిల్లా ఎస్పీ ఆన్లైను బెట్టింగు యాప్లతో జీవితాలను నాశ నం చేసుకోవద్దని యువతకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మార్చి 22న పిలుపునిచ్చారు. నేటి నుండి ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆన్లైను,ఆఫ్లైను క్రికెట్ బెట్టింగులకు పాల్పడేవారు, ముఖ్యంగా యువత అప్రమత్తం ఉండాలని, ఆర్థికంగా జీవితాలను నాశనంచేసే బెట్టింగు యాప్ల జోలికి పోవద్దని ప్రజలు, యువతను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు,జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మా ట్లాడుతూ - బెట్టింగు యాప్ లు వినియోగం వలన ఆర్థికంగా ఎక్కువగా నష్టం కలిగించి,సాఫీ గా సాగిపోతున్న జీవితాలను నాశనంచేస్తాయ న్నారు. చిన్న మొత్తాలతోప్రారంభించిన బెట్టింగు లు, ఆశక్తి పెరిగే కొద్ది పెద్ద మొత్తంలో డబ్బులను బెట్టింగుకు పెట్టి, చివరకు ఆర్థికంగా పెద్ద మొత్తం లో నష్టపోతారన్నారు. బెట్టింగుల్లో ఎదురైన ఓటముల్లో నష్టాన్ని అధిగమించేందుకు మరింత ఎక్కువ పెట్టుబడులు పెట్టడం వలన మరిన్ని అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. బెట్టింగు యాప్లను ప్రారంభంలో సరదాగా వినియోగించి,

చివరకు వ్యసనంగా మారే పరిస్థితులకు చేరు కొంటారన్నారు. ఒకసారి బెట్టింగులకు అలవా టు పడిన వ్యక్తులు తమ ఆలోచనలన్నీ బెట్టిం గు మీదనే పెట్టి, ఆర్థిక నష్టాలతో కుటుంబ సభ్యులతో గొడవలకు పాల్పడతారన్నారు. బెట్టింగులకు అలవాటుపడిన వ్యక్తులు కుటుం బ అవసరాలను నిర్లక్ష్యం చేస్తూ, సంపాదనంతా బెట్టింగుల్లోనే పోగొట్టుకొనే ప్రమాదం ఉందన్నా రు. బెట్టింగులతో డబ్బులను పోగొట్టుకొని మానసిక ఒత్తిడికి గురవుతారని, నిరాశ, ఆత్మ న్యూనత భావాలతో చివరికి ఆత్మహత్యా ప్రయ త్నాలకు దారితీస్తాయన్నారు. బెట్టింగులతో నిత్యం సమయాన్ని గడపడం వలన కుటుంబ సభ్యులు, స్నేహితులకు దూరం కావడమే కా కుండా, విలువైన సమయాన్ని వృధా చేస్తూ, అభివృద్ధికి దూరమవుతారని ప్రజలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.ఈ తరహా బెట్టింగు యాప్లను వినియోగించడం, ఆఫ్ లైను బెట్టింగులకు పాల్పడడం చట్ట విరుద్ధమని, ఎవరైనా బెట్టింగులకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ తరహా కేసుల్లోనిందితుల పై న్యాయస్థానాల్లో నేరం రుజువైతే జైలు శిక్షలు, పెద్ద మొత్తంలో జరిమానాలు తప్పవన్నారు. కావున, ప్రజలు,ముఖ్యంగా యువత తమ జీవితాలను నాశనం చేసే బెట్టింగు యాప్ల జోలికి పోవద్దన్నారు. బెట్టింగులతో డబ్బులు సంపా దించవచ్చున్న పేరాశతో బెట్టింగులకు పాల్పడే కంటే ఆర్థిక భద్రత కోసం కష్టపడి పని చేయడం, న్యాయబద్ధంగా సంపాదించిన నగదును సద్వి నియోగం చేసుకోవడం ఉత్తమమైన మార్గమని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు. ఆన్లైను లే దా ఆఫ్లైను బెట్టింగులకు పాల్పడేవారి సమా చారాన్ని డయల్ 112/100 లేదా 912109483 కి అందించాలని ప్రజలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.



## గంజాయి నిర్మూలనకు సంకల్ప కార్యక్రమం






- గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు
- డీఐజీ గోపీనాథ్ జట్టి ఆదేశాలు

**విశాఖపట్నం, పెన్ పవర్, మార్చి 22 :** గంజాయి నిర్మూలనకు సంకల్ప కార్యక్రమం విశాఖపట్నం రేంజ్ డీఐజీ కార్యాలయంలో డీఐజీ గోపీనాథ్ జట్టి ఆధ్వర్యంలో జరిగింది. గంజాయి అక్రమ రవాణా, నిర్మూలనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖ రేంజ్ డీఐజీ తన కార్యాలయంలో రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని నిరోధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, నిందితుల అరెస్టు, ఆస్తుల జప్తు, మరియు డీ-అడిక్షన్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. గంజాయి అక్రమ రవాణాలో లబ్ధిదారులగా ఉన్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి త్వరితగతిన జప్తు చేయాలని ఆదేశించారు. ఈ కేసుల్లో ఉన్న నిందితులను తక్షణమే గుర్తించి డిటెయిన్ చేయాలని సూచించారు. గంజాయి వినియోగదారులను గుర్తించి, వారికి కౌన్సెలింగ్ చేపట్టే విధంగా కార్యాచరణ రూపొందించాలని, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాలని తెలిపారు. ఇప్పటి వరకు 296 మంది బాధితులను డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స అందిస్తున్నామన్నారు. ఇప్పటికే 24 కొత్త చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. గంజాయి కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారిపై ఉన్న ఎన్.బి.డబ్ల్యూలను ఎగ్జిక్యూట్ చేయాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్షీట్లు దాఖలు చేయాలని సూచించారు. గంజాయి పట్టుకున్న కేసులలో జాతీయ నార్కోటిక్స్ బ్యూరోకు రివార్డు కొరకు అప్లై చేయాలన్నారు. ఫోక్సో కేసుల్లో బాధితులకు కలెక్టర్ ల ద్వారా పరిహారం త్వరగా అందేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు, చిన్నారులు జరిగే నేరాలకు సంబంధించిన నిందితులపై షీట్ లను తెరవలన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలలో భాగంగా శక్తి యాప్, శక్తి బృందాల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలన్నారు. ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. సీసీటీవీలు, డ్రోన్ల ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేరాలను త్వరితగతిన ఛేదించలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీలు తుహిన్ సిన్హా, అమిత్ బర్దర్, వకుల్ జిందాల్, మహేశ్వర్ రెడ్డి, మాధవ రెడ్డి మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## వార్డ్ సచివాలయంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమావేశం





**ఎన్ఏడి, పెన్ పవర్, మార్చి 22 :** జీవీఎంసీ 90వ వార్డు, సచివాలయంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు కోసం వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో వెల్ఫేర్ కమిటీ విధి విధానాలు చెప్పడం జరిగింది. సమావేశ అనంతరం లక్ష్మీ నగర్, ఎఫ్ బ్లాక్ నందు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షులు నరవ పైడ్రాజు, పిల్లల మాణిక్యం, జ్యోతి, వెంకట లక్ష్మి, శ్రీను పట్నాయక్, నాగేశ్వరరావు, మురళీ, బొత్సరాజు, సచివాలయం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# అప్పన్న దర్శనానికి పోటెత్తిన జనం







- వేసవి దృష్టిలో ఉంచుకొని భక్తులకు మజ్జిగ, పిల్లలకు పాలు పంపిణీ.
- భక్తులకు సకల సౌకర్యాలు కల్పించిన ఈవో కె. సుబ్బారావు

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 22 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సింహాచలం, ఉత్తరాంధ్ర కోస్తా ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో సింహగిరిపై అప్పన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని, ఉత్తరాంధ్ర కోస్తా ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి, అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. వేకువ జాము నుండి భక్తులు సింహగిరిని చేరుకోవడంతో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సుబ్బారావు భక్తులకు కావలసిన సౌకర్యాలను పర్యవేక్షిస్తూ..వారికి కావలసిన అన్ని ఏర్పాట్లపై ఉద్యోగులకు తగు సూచనలిస్తూ వేసవి దృష్టిలో ఉంచుకొని, భక్తులకు అసౌకర్యముల కలగకుండా భక్తులకు త్రాగునీరు సదుపాయం మజ్జిగ, పంపిణీ చిన్నపిల్లల కోసం పాలు పంపిణీ ఏర్పాట్లు చేయించారు. కేశఖండన మరియు ప్రసాదాలు వంద, మూడువందులు రూపాయల ఉచిత క్యూ లైన్లు ఎప్పటికప్పుడు భక్తులకు త్వరితగతిన దర్శనాలు కలిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఆలయం ప్రసాద కౌంటర్లు గోపురం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా శానిటేషన్ పనులను పరిశీలించారు. ఆలయ ఉద్యోగులు వారికి కేటాయించిన విధులలో నిమగ్నమై భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సూచనల మేరకు ఉద్యోగులు తమకు కేటాయించిన విధులను నిర్వహించారు. వీరితో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, ఏఈఓ ఆనంద్ కుమార్, తదితరులు ఉన్నారు.

# ఫారం పాండ్స్ నిర్మిద్దాం.... వాన నీటిని ఒడిసిపడదాం...

### స్వయంగా గునపం పట్టి మట్టిని తవ్వి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్...



**కురుపాం / (గరుగుబిల్లి), పెన్ పవర్, మార్చి 22 :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్లను నిర్మించి, వాన నీటిని ఒడిసిపడదామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రైతులకు పిలుపు నిచ్చారు. తద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకొని, అవసరమైన సమయంలో నీటిని వినియోగించుకునే సౌలభ్యం కలుగుతుందని అన్నారు.

ప్రపంచ జల దినోత్సవం సందర్బంగా గరుగుబిల్లి మండలం కొంకడివరం గ్రామంలో సామూహిక ఫారం పాండ్స్ పనులు డ్వామా ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వయంగా గుణపం పట్టి మట్టిని తవ్వి ఫారం పాండ్ల పనులను ప్రారంభించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్త ప్రాణకోటికి జలమే ఆధారమని, జలం లేనిదే.. జీవం లేదని అన్నారు. అటువంటి జలాల ఆవశ్యకతను తెలుసుకొని, వాటిని సంరక్షించు కోవడమే ప్రపంచ జల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మంచినీటి విలువ గురించి అవగాహన పెంచడానికి, మంచినీటి వనరులను తెలివిగా ఉపయోగించుకునేలా పిలుపు నిచ్చేందుకు ప్రతి ఏడాది మార్చి 22న ప్రపంచ జల దినోత్సవంను జరుపు కుంటున్న సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. ప్రాణాధారమైన జలాలను ఒడిసి పట్టుకోకుంటే భవిష్యత్తులో నీటి కష్టాలు తప్పవని, వేగంగా పడిపోతున్న భూగర్భ జలమట్టాలను పెంచుకోవడం మానవాళికి చాలా అవసరమని తెలిపారు. జలనిధిలో ప్రజా భాగస్వామ్యం పెరిగేలా గ్రామాల్లోని ప్రజలను, రైతులను అధికారులు చైతన్యపరుస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత నిర్మాణాలు చేపడితే వ్యర్థ జలాలు రహదారులపైకి రాకుండా ఇంకుడు గుంతల్లోకి చేరి భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. రైతులు పొలాల్లో నీటి కుంటలు, ఫారం ఫాండ్స్ నిర్మించు కోవాలని కలెక్టర్ సూచించారు. భూమికి చేరే ప్రతి నీటి బొట్టు అమూల్యమైనదేనని, దీన్ని ఒడిసి పడితేనే భూగర్భ జలం పెరుగుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.భావితరాలకు నీటి కొరత లేకుండా చూసుకోవలసిన భాద్యత మనందరిపై ఉందని, భూగర్భ జలాలు పెంపొందించడం వలన అటు పంటపొలాలు,ఇటు ఇంటి అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ఇప్పటికే ఫారం పాండ్ల పనులు ప్రారంభించిన రైతు అల్లు తిరుపతినాయుడును కలెక్టర్ ఈ సందర్బంగా దుస్సాలువతో ఘనంగా సత్కరించారు.

ఈ పర్యటనలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు,జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారి ఒ.ప్రభాకరరావు, గరుగుబిల్లి మండల తహశీల్దార్ పి.బాల, యంపిడిఓ జి.పైడితల్లి, సర్పంచ్ అల్లు అప్పల నాయుడు, రైతులు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

- క్షయ వ్యాధి పై అవగాహన ర్యాలీ





**విశాఖ దక్షణం, పెన్ పవర్, మార్చి 22. :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం నుం డి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు మరియు జిల్లా ప్రోగ్రాం అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీ అనంత రం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశమంది రం నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సమా వేశం జరిగింది. ఈ సమావేశమునకు డా.పి.జగ దీశ్వర రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరిం దిర ప్రసాద్ వారు ముఖ్య అతిదిగా పాల్గొన్నా రు. మరియు వీరితో పాటుగా కేజీహెచ్ సూప రింటెండెంట్ డా.శివానంద, ప్రభుత్వ చాతీ అసుపతి సూపరింటెండెంట్ డా.సునీల్ కుమార్ వారు, జిల్లా క్షయ నివారణ అధికారి డా.ఎన్. పూర్ణే%శీ%ద్ర బాబు వారు ఈ సమావేశం లో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని మనమందరం కలిసికట్టుగా నిర్మూలిం చాలని పిలుపునిచ్చారు. క్షయ వ్యాధి సోకిన వ్యక్తులను వారి కుటుంబ సభ్యుల పట్ల వివక్ష చూపరాదని ఈ సందర్భంగా వారు ప్రధాన మం త్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 33.2 లక్షలు సి.ఎస్.ఆర్. యాక్టివిటీ ద్వారా బహుకరించిన నాల్కో కంపెనీ వారికి ప్రత్యేక కృత్షతలు తెలియచేసారు. ఈ జిల్లా లో ఇప్పటికి 1456 టిబి కేసులు నమోదైనవి. వీరిలో జనవరి నుండి ఇప్పటివరకు 927 కేసుల కు నాల్కో వారి సాయంతో ఫుడ్ ప్యాకెట్స్ ఇవ్వడం జరిగింది, ఉత్తమ అవార్డ్ గ్రహీతలకు సర్టిఫికేట్లు ప్రధానం చేసారు.తదుపరి డా.పి.జగ దీశ్వర రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ టిబి సోకినా వ్యక్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. సభకు హాజరైన సిబ్బంది అందరికి వారి యొక్క సేవలను కొనియాడారు. అలాగే మనమందరం మరింత బాధ్యత వహించి పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా క్షేత్ర స్థాయిలో అందరికి వైద్యం అందేలా చూడాలని తెలియచే సారు. డా.ఎన్.పూర్ణే%శీ%ద్ర బాబు, జిల్లా క్షయ నివారణ అధికారి వారు మాట్లాడుతూ ఈ వ్యాధి "రాబర్ట్ కోక్" అనే శాస్త్రవేత్తకు రావడం జరిగిందని మార్చి 24 న కనుగొని టిబి వ్యాధని గుర్తించారని ఈ సందర్భంగా మార్చి 24 న ప్రపంచ టిబి వ్యాది దినోత్సవం గా జరుపుకుం టున్నామని తెలియచేసారు.

ఈ కార్యక్రమం లో జిల్లా ప్రోగ్రాం అధికారులు, టిబి, లెప్రసీ కార్యాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చౌడుపల్లిలో ఫామ్ ఫండ్ ప్రారంభం-ప్రపంచ జల దినోత్సవం



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 22:-** ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు చింతపల్లి మండలంలోని చౌడుపల్లి పంచాయతీ పరిధిలో గల చౌడుపల్లి ఆవాసంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన ఫామ్ ఫండ్ ను జడ్పిటిసి ఎంపీపీ , స్థానిక సర్పంచ్,ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావు కూటమి పెద్దలు, నీటి సంఘం నాయకులు, పీసా కమిటీ సభ్యులు, స్థానిక వార్డ్ మెంబర్లు, క్లస్టర్ ఏపీ డి ప్రారంభించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఇ జి ఎస్ సిబ్బంది ఏ పి ఓ ,ఈ సి, టి ఏ ,, పంచాయతీ పరిధిలోగలఎన్ ఆర్ ఇ జి ఎస్ వేతన దారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ ని పరామర్శించిన శాసన సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు



**పాడేరు,పెన్ పవర్ మర్చి 22:**పాడేరు శాసన సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాస్ కుమారుడు మజ్జి ఆదిత్య ప్రణీత్ గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గత నాలుగు రోజులు ముందు మరణించాడు ఆ విషయం తెలుసుకున్న పాడేరు శాసన సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు విజయనగరంలో శ్రీనివాస్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీనివాస్ కి పరామర్శించి కుమారుడు ఆదిత్య ప్రణీత్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ బి పడాబి ముగింపు





**సిడిపిఓ,ఐసిడిఎస్ ప్రాజెక్టు**
**జీవి రమణి**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 22:-** చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయపు పరిధిలోని 254 అంగన్వాడి కేంద్రములకు పోషన్ బి పడాబి సదా కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో మూడు రోజుల శిక్షణ ముగింపు శిక్షణ కార్యక్రమంలో గత రెండు రోజుల నుంచి ప్రొజెక్టర్ ద్వారా విషయ పరిజ్ఞానం, ఫీడ్ బ్యాక్ రిపోర్టు, సర్టిఫికెట్స్ డౌన్లోడింగ్, శిక్షణ కార్యక్రమంలో గ్రహించిన విషయాలపై పరీక్ష నిర్వహించడం జరిగింది. పాల్గొన్న అంగన్వాడీ కాంత్యేకర్తలు అందరూ నిర్వహించిన పరీక్షలో విషయ జ్ఞానం పె%శీ%పొందించుకోవడం జరిగింది. తల్లి పిల్లల ఎదుగుదల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇంకా అనేక విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారులు పనసల ప్రసాద్, బోడం నాయుడు,

హై స్కూల్ హెడ్మాస్టర్ అప్పారావు, స్కూలు టీచర్స్ పాల్గొని పిల్లల ఎదుగుదల కు తోడ్పడే విషయలు విశిదంగా ఈ కార్యక్రమంలో తెలియ జేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో సిడిపిఓ జివి రమణ, ఏ సి డి పి ఓ

ఎం రామలక్ష్మి, సూపర్వైజర్స్ ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విలువైన సమాచారాన్ని తెలియజేశారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యేకు వినతి పత్రం

**సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చ్ 22:** మండలంలోని పెదవలస పంచాయతీలోని పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పాడేరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో ప్రధానంగా నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపున ఉన్నటువంటి కాఫీ తోటల మొక్కలకు రైతులకు నష్టపరిహారం రాలేదని నష్టపరిహారం అందేలా కృషి చేయాలని వినతి పత్రంలో కోరారు. అలాగే పంచాయతీలో అన్ని గ్రామాలకు సిసి రోడ్లు మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరారు. అందుకు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సానుకూలంగా స్పందించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్,జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, మాజీ



పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, ఏఎంసి మాజీ డైరెక్టర్ విరోజి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు ఉత్సవాలు

**ఏప్రిల్ 24,25,26,27**
**శాసన సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు**

**చింతపల్లి పెన్ పవర్ మార్చి22:-**
చింతపల్లి గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు నిర్వహించిన సమావేశంలో చింతపల్లి మండల కేంద్రంలో కొలువుతీరిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు పండుగ తేదీలను ఏప్రిల్ నెలలో 24,25,26,27, నాలుగు రోజులుగా జరగబోయే ఉత్సవాలకు శాసన సభ్యులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ప్రకటించారు

ఉత్సవ కమిటీ అధ్యక్షులు దురియ హేమంత్ ప్రధాన కార్యదర్శిగా పసుపులేటి వినాయకరావు ఉపాధ్యక్షులు గా ఎంపీపీ కోరాబు అనూష దేవి ప్రధాన కార్యదర్శులు జడ్పీటీసీ పోతురాజు బాలయ్య ప్రకటించిన ఆలయా కమిటీ చైర్మన్ శాసన సభ్యులు ఉత్సవాలకు ఉద్దేశించి మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో నాలుగు రోజులుగా జరగబోయే ఉత్సవాలకు గ్రామస్తులు ఉద్యోగస్తులు వర్తక సంఘం నాయకులు వివిధ రాజకీయ పార్టీలు, మీడియా మిత్రులు, యువత అందరూ ఏకమై సమన్వయం చేసుకుంటూ ఘనంగా జరుపుటకు ప్రతి ఒక్కరు కృషి చేసి అందరు భాగస్వాములై ఘనంగా చేయాలని కోరారు, పురుజనుల ఇష్ట దైవం భక్తులందరికొంగుబంగారం

మన అందరి కోరికల కల్పవల్లి నలుదిక్కులనుండిఅనునిత్యంజాతర మహోత్సవానికి తెలుగు నాట నూతన సంవత్సర ఉగాది పరవదినానికి ముందు నాంది పలికి గంధ అమావాస్య లో జరుపు తలపెట్టిన జాతరకు జాగారాలతో మొదలై ధూప దీప నైవేద్యాలతో భక్తిశ్రద్ధలతోఘటాల ఊరేగింపుతో అంబరాన్ని అంటే సంబరాలతో కళ్ళు మిరమిడ్లుకొలిపేబాణాసంచలతో యువత కేరింతలు కొట్టే సాంస్కృతిక కార్యక్రమాలతో నాలుగు దినాల ఉత్సవానికి జన సందోహం అందరి సంపూర్ణ మద్దతు వారికి లభించడం శుభసూచకం తదుపరి కార్యక్రమాన్ని అంతటి కూడా వారి నాయకత్వాన దిగ్విజయంగా జరగాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు సంఘవిద్రోహ చర్యలు అల్లరి మూకల అల్లర్లు తావు లేకుండా సౌకర్యాలు మెండుగా ఉండాలని ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావువెంకటరమణ, వర్తక సంఘం అధ్యక్షులు బేతాళుడు పోలీస్ సిబ్బంది వివిధరాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘం నాయకులు, వర్తక సంఘం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు







# మెడికవర్ హాస్పిటల్ వ్యర్థాలన్నీ గెడ్డలోకి

- దుర్వాసనకు భరించలేక తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు
- అంజయ్యనగర్‌లో పెంచిన ఇంటిపన్నులు రద్దు చేయాలి
- ఏక పక్ష నిర్ణయంతో ఇంటి పన్నులు వేయడాన్ని తీవ్రంగా ఖండించిన
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి 22** :18వవార్డు అంజయ్యనగర్ కాలనీలో జివిఎంసి అన్యాయంగా పెంచిన ఇంటిపన్నులు, వాటర్ ట్యాక్స్ తక్షణమే రద్దుచేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేసారు.సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భా గంగా శనివారం ఉదయం 6 గంటల నుండి ఇం టింటికి సిపిఎం నాయకులు వెళ్లి ప్రజా సమ స్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి. కుమార్, జోన్ కార్యదర్శి వి.కృష్ణారావులు పాల్గొని మాట్లాడుతూ అంజయ్యనగర్ ప్రాంతం ప్రభుత్వ స్కీం ఇళ్ళులకు ఏడాదికి 250 రూ?లు పన్ను ఉండేదని నేడు ఆస్తివిలువ ఆధారిత పన్నుకు మార్చడంతో ఒక్కో ఇంటికి మూడు వేల నుండి ఐదు వేలు వరకు ఏడాదికి చెల్లిస్తు న్నట్లు ప్రజలు వాపోయారని తెలిపారు. ఇది మురికివాడ ప్రాంతం అయినప్పటికీ జివిఎంసి అధికారులు తమ ఏక పక్ష నిర్ణయంతో ఇంటి పన్నులు వేయడాన్ని తీవ్రంగా ఖండిరచారు. ఈ కాలనీకి ఆనుకొని ఉన్న పెద్ద గెడ్డ ఉంది. ఈ గెడ్డ ఆరిలోవ ప్రాంతం నుండి కనెక్షన్ ఉండటంతో ఆరిలోవ హాస్పిటల్స్, అపార్ట్మెంట్ వాసులు, వెంకోజిపాలెం మెడికవర్ హాస్పిటల్ యొక్క వ్యర్థాలన్నీ గెడ్డలోకి వదలడంతో దుర్వాసనకు భరించలేక తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్న ట్లు తెలిపారు. దోమలు, దుర్వాసన విపరీతంగా పెరిగాయన్నారు. విద్యుత్ బిల్లులు గతం కంటే 200 రెట్లు పెరగడంతో ఈ కాలనీ వాసులు తీవ్ర ధరా భారాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. సిపి ఎం చైతన్య యాత్ర దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.

ఈ యాత్రలో సిపిఎం స్థానిక నాయకులు జె.కోదండ, పి వి.రమణ, ఎన్.వి.రమణ, ఎం.చంటి, రాజేష్, సంతోష్, జిల్లా కమిటీ సభ్యులు యు.ఎస్.ఎన్.రాజు, ఐద్వా నాయకులు కుమారి, ప్రియాంక, సిఐటియు నాయకులు వెంకటరావు, సీనియర్ నాయకులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు ఉన్న 4701కి ఈకేవైసీ తప్పనిసరి,

**పద్మనాభం, పెన్ పవర్ మార్చి 22. :** మండలంలోని రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంలోని వ్యక్తి కూడా ఈకేవైసీ తప్పని సరిగా మండలంలోని పెండింగ్లో ఉన్న 4701 పీకేవైసీ చేయించుకోవాలని సి ఎస్ డి టి పి మురళి బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తి మార్చి 31వ తారీకు లోపు ఈకేవైసీ చేయించుకోవాలని తద్వారా రేషన్ ఎటువంటి ఇబ్బంది లేకుండా తీసుకువచ్చిన అని తెలియజేశారు. ఇప్పటికే రేషన్ కలిగిన వ్యక్తులు ఈకేవైసీ చేయించుకు న్నట్లయితే అవసరం లేదని, 6 నుండి 60 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తులు ఎవరైనా ఈ కేవైసీ చేయించుకోలేనట్లయితే తప్పనిసరిగా చేయిం చుకోవాలని అన్నారు. వారి పరిధిలో వున్నా 38 రేషన్ డిపోలో రేషన్ డీలర్లు ఈ కేవైసీ చేస్తారని చేయించుకోలేని వారు ఎవరైనా ఉంటే వారి వద్దకు వెళ్లి చేయించుకోవాలని తెలియజేశారు. మండలంలోని 47286 యూనిట్స్ ఉంటే 4258 5 యూనిట్స్ అయినవని 4701 యూనిట్స్ ఈకేవైసీ పెండింగ్ ఉన్నాయని తెలియజేశారు. ఇప్పటివరకు ఎవరైనా చేయించుకోలేనట్లయితే మార్చి 31 వ తారీకు లోపు చేయించుకోవాలని సి ఎస్ డి టి కోరారు.

# ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు

- ప్రతి నీటి బొట్టు ను ఆదాచేద్దాం
- సకల జీవరాశికి,భవితరాలకు తాగునీరు అందిద్దాం
- జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్ ,పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 22.** : సకల మానవాళికి నీరు ప్రాణదారమైనదని, విశాఖ ప్రజలందరూ ప్రతి నీటి బొట్టును ఆదా చేసి భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నీటిని సంరక్షించా లని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన కలెక్టర్ ఛాంబర్ లో "ప్రపంచ జల దినోత్సవం "సందర్భంగా జీవీ ఎంసీ మరియు రూరల్ వాటర్ సప్లై అధికారు లతో నీటి నిర్వహణపై కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ సకల మానవాళికి తాగునీరు అవసరమని, కొన్ని వాతావరణ పరిస్థితులు వలన నీటి వన రులు తగ్గిపోతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటకుండా ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ, ఆదా చర్యలు చేపట్టాలని, ఇంటి నిర్మాణం చేసేటప్పుడు తప్పకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు బిల్డింగులు నిర్మించేటప్పుడే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేలా సంబంధిత నిర్మాణ ప్లానులను మంజూరు చేయాలని అధికారులకు సూచిం చారు. పట్టణ ప్రాంతాలలో రోడ్లు ఇండ్లు నిర్మా ణాల వలన వర్షపు నీరు భూముల్లోనికి చేరడం లేదని అందువలన భూగర్భ జలాలు అట్టడు గుతున్నాయన్నారు.వాటర్ మీటర్లను అవకాశ ము ఉన్నంతవరకు ఎక్కువగా అమర్చాలని, దీని ద్వారా ప్రజలలో బాధ్యతాయుత నీటి నిర్వహణను ప్రోత్సహించడం జరుగుతుంద న్నారు. త్రాగు నీటిని డబ్ల్యు టి పిఎస్ లలో శుద్ధి చేసి పంపడానికి ఎంతో శ్రమ, సమయం అవసర మవుతుందో ప్రజలు తెలుసుకునేలా అవగాహ న కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే తిరు మల నగర్, జే ఆర్ నగర్ ప్రాంతాలలో నివాసిత సంక్షేమ సంఘాలు ప్రతి ఇంటికి ఇంకుడు గుం తలు ఏర్పాటు చేసి పలు కాలనీల కుఆదర్శంగా నిలిచారన్నారు. ప్రస్తుతం అర్బన్ లో 115 ఎల్ పి సి డి మరియు రూరల్ లో 55 ఎల్ పి సి డి తాగునీరు సప్లై అవుతుందని, దీనిని అర్బన్ లో 135 ఎల్ పి సి డి మరియు రూరల్ లో 75 ఎల్ పి సి డి లు తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తు న్నామని తెలిపారు. వర్షపు నీరు సముద్రంలో నికి వృధాగా పోకుండా చర్యలు చేపట్టేందుకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ఎన్జీవోస్ నివాస సంక్షేమ సంఘం సభ్యులు మొదలగువా రు వాటర్ మేనేజ్మెంట్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పై చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే మిగతా కాలనీల లోని సొసై టీ సభ్యులు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని నివాసిత సంక్షేమ సంఘాలకు, ఎన్జీవోలకు విజ్ఞప్తి చేశారు. మనకు 15వ ఆర్థిక సంఘం నిధులతో అమృత్ 2.0 పలు నీటి ప్రాజెక్టులు అమలు చేయడం జరుగుతుందని ఎకో వైజాగ్, ఎకో బ్లూ, ఎకో గ్రీన్ కు సంబంధించి కార్యక్రమా లు నగరంలో చేపట్టడం జరుగుతుందని, జీవీ ఎంసీ పరిధిలో 50 నీటిమడుగులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, వి ఎం ఆర్ డి ఏ గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ కొరకు స్పాంజ్ పార్కులను అభివృద్ధి చేయడం, పారిశ్రామిక సంస్థలు సి ఎస్ ఆర్ నిధుల సహాయంతో సర స్సులు చెరువులు ఆధునికరించడం జరుగు తుందన్నారు. విశాఖ నగరానికి ఏలేరు, గోదావ రి, రైవాడ, తాటిపూడి, మేఘాద్రి గెడ్డ, గోస్తాని, గంభీరం, ముడసర్లోవ తదితర జలాశయాల నుండి విశాఖ ప్రజలకు పరిశ్రమలకు నీరు సర ఫరా చేయడం జరుగుతుందన్నారు. నీటి పొదు పు చర్యలు చేపట్టేందుకు ప్రజలు నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోస్ సహకారం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కేంద్ర నీటిపారుదల మరియు విద్యుత్తు బోర్డు ఆధ్వ ర్యంలో జీవీఎంసీ నీటి వనరులను సమర్ధంగా వినియోగించుకోవడంలో ప్రతిభ కనపరిచి నందుకు పురస్కారం కూడా అందించారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ తాగునీటి విభాగం పర్యవేక్షక ఇంజనీరు రాజేంద్ర కృష్ణ,రూరల్ తాగునీటి విభాగం పర్యవేక్షక ఇంజనీరు కె వెం కట చౌదరి, ఎన్విరాన్మెంట్ సెల్, అసైన్బిలిటీ రెసిలియన్స్ యూనిట్ తదితరులు పాల్గొన్నా రు.

# మాస్టర్ ప్లాన్ లో రహదారుల అలైన్మెంట్ మార్పు చేయాలి.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 22 :**వి ఎం ఆర్ డి ఎ రూపొందించిన మాస్టర్ ప్లాన్ 2041కి సంబంధించి వైజాగ్ పోర్ట్ నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి నేరెళ్ళ వలస గుండా వెళ్లే 70 మీటర్ల రహదారి అలైన్మెంట్ మార్పు చేయాలని ఆయా ప్రాంత ప్రజలు వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని శనివారం ఉదయం కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మధ్య, ఎగువ మధ్యతరగతి వర్గాలకు చెందిన మేమంతా ఎంతో కష్టపడి నేరెళ్లవలస వద్ద వి ఎం ఆర్ డి ఎ అభివృద్ధి చేసిన పలు లేఅవుట్ల లో స్థలాలు కొనుగోలు చేశామని, అలానే అదే రహదారిలో అనేక మంది పలు లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేశారని, ఐతే గత వైఎస్ఆ ర్సీపీ ప్రభుత్వ హయాంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్ లో ఆయా రాజకీయ నాయకుల అవసరాలకు అనుగుణంగా భోగాపురం విమానాశ్రయం వెళ్లేందుకు నేరెళ్ల వలస వద్ద వారి స్థలాల మీదుగా 70 మీటర్ల రహదారి నిర్మాణం ప్రతిపాదన చేశారని, ఇదే కొనసాగితే తమ స్థలాలు పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల 70 మీటర్ల రహదారి ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ త్వరలో మాస్టర్ ప్లాన్ పై అభ్యంతరాలు స్వీకరించి అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో మాస్టర్ ప్లాన్ సవరిస్తామని హామీ ఇచ్చారు.

# జల వనరులను పరిరక్షించుకుందాం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 22:** మండలంలో జలదినోత్సవాన్ని పురస్కరించుకొని లకవరపుపేట పంచాయితీ బోయపాలెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు రెండు లక్షల 47 వేల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఫారంపాండ్ పనులను స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ ,ఎంపీటీసీ సత్యనారాయణ, కూటమి నాయకులు బోండ్ల చిరంజీవి కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిని భద్రపరిచి వినియోగించుకోవలసిన ఆవశ్యకత, బాధ్యత మనందరి పైన ఉందని, నీటిని పొదుపు చేసే విధంగా ప్రభుత్వం ప్రకృతి సిద్ధమైన వ్యవసాయానికి నీరును ప్రధానంగా ఆదా చేసే దిశగా ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం పాండ్స్ ఏర్పాటు చేస్తుందని, దీనివలన వ్యవసాయానికి కావలసిన నీరు అందించడంతోపాటు, భూగర్భ జలాల పెంపునకు దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీలు, మహిళా పోలీస్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తగ్గను... టెక్కలి అభివృద్దే నా లక్ష్యం.





- టెక్కలిలో పర్యవేక్షించిన మంత్రి అచ్చన్న.
- టెక్కలి అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక.

**టెక్కలి, పెన్ పవర్, మార్చి 22 :**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పలు అభివృద్ధి కార్యక్రమాలను వీక్షించి టెక్కలి అభివృద్ధికి ప్రణాళిక తయారు చేస్తున్నానని తన అభిప్రాయాన్ని తెలిపారు. వివరాల్లోకి వెళ్తే శనివారం టెక్కలి లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి అచ్చన్న పర్యవేక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సీసీ కెమెరాలు, రహదారి నిర్మాణ పనులను చూసి పలు సూచనలను అధికారులకు తెలియజేస్తూ టెక్కలితోపాటు నియోజకవర్గాన్ని మరియు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు నడుపుతానని ముక్తకంఠంతో తెలియజేస్తూ ప్రజలతో మమేకమై, వారి అభిప్రాయాలను, సూచనలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, టెక్కలి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు డీ.ఐ.జీ గోపీనాథ్ జట్టి






**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం,మార్చి 22:** : విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి తన కార్యాలయం నుండి రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు మరియు ఇతర పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావే శంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని నిరోధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, నింది తుల అరెస్టు, ఆస్తుల జప్తు, మరియు డీ-అడిక్ష న్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. గం జాయి అక్రమ రవాణాలో లబ్దిదారులుగా ఉన్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి త్వరితగతిన జప్తు చేయాలని ఆదేశించారు. ఈ కేసుల్లో ఉన్న నిం దితులను తక్షణమే గుర్తించి డిటెయిన్ చేయా లని సూచించారు. గంజాయి వినియోగదారు లను గుర్తించి, వారికి కౌన్సెలింగ్ చేపట్టే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరిం చాలని తెలిపారు. ఇప్పటి వరకు 296 మంది బాధితులను డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి చికిత్స అందిస్తున్నామన్నారు. ఇప్పటికే 24 కొత్త చెక్ పోస్ట్లను ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు. గంజాయి కేసుల్లో తప్పించు కుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారిపై ఉన్న ఎన్.బి.డబ్ల్యు లను ఎగ్జి క్యూట్ చేయాలని ఆదేశించారు. కేసుల దర్యా ప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని సూచించారు. గంజాయి పట్టుకున్న కేసులలో జాతీయ నార్కోటిక్స్ బ్యూ రో కు రివార్డు కొరకు అప్లై చేయాలన్నారు.

ఫోక్సో కేసుల్లో బాధితులకు కలెక్టర్ ల ద్వారా పరిహారం త్వరగా అందేటట్లు చర్యలు చేపట్టా లన్నారు. మహిళలు, చిన్నారులు జరిగే నేరా లకు సంబంధించిన నిందితులపై షీట్ లను తెరవలన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలలో భాగంగా శక్తి యాప్ %ద% శక్తి బృందాల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్స హించాలన్నారు. ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమా లను ముమ్మరం చేయాలి. సీసీటీవీలు, డ్రోన్ల ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి నేరాలను త్వరితగతిన ఛేదించలని అధికారు లకు సూచించారు.

ఈ సమావేశంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ తో పాటు, జిల్లా ఎస్పీ లు తుహిన్ సిన్హా,అమిత్ బర్దర్, వకుల్ జిందా ల్, మహేశ్వర్ రెడ్డి, మాధవ రెడ్డి మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు టీమ్స్, శక్తి యాప్ రక్షణ కవచం.

ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 22 :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు శక్తి టీమ్స్ కాకినాడ జిల్లా ఎస్పీ ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికలు భద్రత కొరకు శక్తి టీమ్స్, శక్తి యాప్ లను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, మరియు ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. కాకినాడ జిల్లాలో ప్రతీ ఒక్క మహిళ, గృహిణిలు విద్యార్థినిలు, బాలికలు మీ యొక్క ఫోన్లు నందు ఈ శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందగలరని కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, తెలిపారు. కాకినాడ జిల్లాలో 4 బృందాలుగా శక్తి టీమ్స్ పని చేస్తాయని వీటిలో కాకినాడ సబ్ డివిజన్ పరిధిలో-3 ,పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలో -1 పనిచేస్తాయని తెలిపారు. ప్రతి బృందానికి మహిళా సబ్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జిగా ఉండి పర్యవేక్షిస్తారని తెలిపారు. స్కూల్స్ , కళాశాలలు విడిచి పెట్టే సమయంలో, మహిళలు,బాలికలు ఉదయం వాకింగ్ సమయంలో మహిళల బాలికలకు భద్రత, రక్షణ కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి యాప్ కు సంబంధించి "శక్తి యాప్" లోగోను ట్రైని ఏఎస్పీ కుమారి. సుస్మిత, ట్రైనీ డిఎస్పీ కుమారి జీవన, జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ కి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో శక్తి బృందాలకు కేటాయించిన 30 శక్తి పెట్రోలింగ్ వాహనాలను జిల్లా ఎస్పీ జండా ఊపు ప్రారంభించారు. ఈ శక్తి బృందాలు మహిళా, బాలికల రక్షణ, భద్రత విషయంలో అవసరమైతే బాడీవార్న్ కెమెరాస్ ఉపయోగిస్తారని తెలిపారు. ప్రజలు ఎక్కువగా చేరే ప్రాంతాలలో, మహిళలు, బాలికలు రక్షణ మరియు భద్రత కల్పించే విధంగా " డ్రోన్" వినియోగిస్తామని తెలిపారు. ఈ శక్తి బృందాలు మహిళా, బాలికల రక్షణ విషయంలో బాధ్యతలు నిర్వహించే క్రమంలో అవసరమైతే దగ్గరలో గల పోలీస్ స్టేషన్ నందు సహాయం తీసుకోవాలని తెలిపారు. మహిళా, బాలికల ఎక్కువగా చేరే ప్రాంతాలలో మహిళలకు సంబంధించి చట్టాలను, వాళ్ల రక్షణ కొరకు ఏర్పాటు చేయబడిన హెల్ప్ లైన్ నెంబర్లను, డ్రగ్స్, సైబర్ నేరాలు వంటి వాటిపై తెలియపరచి, పిల్లలకు గుడ్ టచ్ -బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ శక్తి యాప్ మహిళలు బాలికలు వాళ్ల ఫోన్లలో ఎక్కువగా నిక్షిప్తం (డౌన్లోడ్) చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్. శ్రీనివాసరావు, కాకినాడ ఎస్డీపివో మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం డిఎస్పీ శ్రీ హరి రాజు, ట్రైనీ ఏఎస్పీ కుమారి. సుస్మిత ట్రైనీ డిఎస్పీ కుమారి.జీవన, ఇన్స్పెక్టర్ మహిళా పోలీస్ స్టేషన్ రామచంద్రరావు, కాకినాడ పట్టణ ఇన్స్పెక్టర్లు, మహిళా సబ్ ఇన్స్పెక్టర్లు లలితాదేవి, లక్ష్మీకాంతం, దుర్గాదేవి మరియు మహిళ ఎస్సైలు, పీసీలు, అంగన్వాడీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము పి.రామచంద్రరావు, ఇన్స్పెక్టర్, మహిళా పోలీస్ స్టేషన్ కాకినాడ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

## ఆగి ఉన్న వ్యాన్ ను ఢీ కొట్టిన లారీ - వ్యక్తి మృతి





**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, మార్చి 22:** గండేపల్లి మండలం మురారి గ్రామ శివారు అన్నపూర్ణ హెూటల్ ఎదురుగా జాతీయ రహదారిపై ఆగి ఉన్న హైవే మెయింటినెన్స్ వ్యాన్ ను వెనుక నుంచి లారీ బలంగా ఢీ కొట్టింది. హైవేపై పనులు చేసేందుకు స్టాండర్డ్ వాహనమైన వ్యాన్ ను ఆపి డ్రైవర్ గండేపల్లి గ్రామానికి చెందిన దోనాల కృష్ణ(45) సేఫ్టీ కోన్లు పెడుతుండగా లారీ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో డ్రైవర్ మధ్యలో ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు అక్కడికి చేరుకున్నారు. లారీని వెనక్కి తీయించి మృతదేహాన్ని బయటకు లాగారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. అయితే విషయం తెలిసిన స్థానిక గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని హైవేపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. కృష్ణ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హైవే అధికారులు న్యాయం చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. దీనిపై ఎస్సై శివ నాగబాబు కేసు నమోదు చేశారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, మార్చి 22** : పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పదిహేను వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.2,34,930, అన్నదాన విరాళాల ద్వారా రూ. 56,205, కేశఖండన ద్వారా రూ. 5,560, తులాభారం ద్వారా రూ. 550, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 24,915, మొత్తం రూ. 3,22,160 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహెూర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు నాలుగు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం ఏర్పాటు కు వ్యతిరేకం.

- మూడు వార్డుల్లో మహిళలు ఆందోళన.
- షాప్ ఏర్పాట్లు చేస్తే మూల్యం చెల్లిస్తారు.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 22** :మండపేట సత్యశ్రీ రోడ్ లో సప్తగిరి థియేటర్ వద్ద మద్యం షాప్ ఏర్పాటు ను 28,29, 30 వార్డుల్లో మహిళలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనిపై గత మూడు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. 29 వ వార్డు కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, 28 వ వార్డు వైసిపి ఇన్ ఛార్జ్ మొండి మురళీ ల నేతృత్వం లో ఈ ఆందోళన చేపట్టారు. గతంలో సత్య శ్రీ థియేటర్ పక్కన మద్యం షాప్ ఏర్పాటు చేస్తే తాము తీవ్రస్థాయి లో వ్యతిరేకించిన విషయాన్ని స్థానికులు గుర్తు చేశారు. కూటమి అధికారం లోని వచ్చిన తరవాత మద్యం షాపులు దక్కించుకున్న కొందరు ఇక్కడ షాప్ ఏర్పాటు కు ప్రయత్నం చేస్తే అడ్డు కున్నట్లు చెప్పారు. వారు బైపాస్ రోడ్డు కు తరలి పోయారని చెప్పారు. ఇప్పుడు కల్లు గీత కార్మికుల కోటా లో వచ్చిన షాప్ ను సప్తగిరి ఎదుట ఏర్పాట్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడ ఏర్పాటు చేస్తే ఈ మూడు వార్డుల్లో వచ్చే ఎన్నికల్లో కూటమి కి మూల్యం చెల్లించే లా చేస్తామని హెచ్చరించారు. అసలే ఇరుకైన రోడ్ అని, పైగా ఇటీవల ఇక్కడ ప్రమాదాలు జరిగి ఇద్దరి ప్రాణాలు గాల్లో కలిసిపోయాయనీ స్తానిక మహిళలు చెబుతున్నారు. ఇక్కడ షాప్ ఏర్పాటు వివాదం పై పోలిసులు చర్చలు జరిపారు. అయినప్పటికీ వివాదం కొలిక్కి రాలేదు. గత మూడు రోజులు క్రితం మహిళలు టౌన్ పోలిసులకు వినతి పత్రం అందజేశారు.

# అయోడిన్ లోపంతో ఆరోగ్య సమస్యలు



**ఆలమూరు,పెన్ పవర్, మార్చి 22:**అయోడిన్ లోపంతో పలు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐజిడి కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల,నర్సిపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నందు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ వారిచే అయోడిన్ లోపంతో పిల్లలకు ఎటువంటి అనారోగ్యాలు వస్తాయి అనే విషయంపై పోషణ మేళ, అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి బి అప్పాజీ హాజరై ఈ మేళను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోడిన్ లోపంతో పిల్లలతోపాటు, మహిళలు పలు రుగ్మతలకు గురవుతారని, అంతా ప్రతి రోజూ కనీసం 150 మిల్లీగ్రాముల అయోడిన్ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల నమోదు ప్రక్రియ (ఎత్తు,బరువు), ఆరోగ్యకరమైన వంట పద్ధతులు మీ ఆహారం తెలుసుకోండి. పౌష్టికాహారం అనే విషయాలపై అవగాహన కలిపిస్తూ రింగ్ గేమ్,క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి చంద్రశేఖర్ బాబు,ఓఆర్డబ్ల్యు ఎస్ సునీత,ఉపాధ్యాయులు,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తడిచెత్త, పొడిచెత్త సేకరణ సక్రమంగా జరగాలి



జిల్లా పంచాయతీ అధికారి బి శాంతలక్ష్మి



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి22:**గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ సక్రమంగా జరగాలని జిల్లా పంచాయతీ అధికారి బి.శాంతలక్ష్మి అన్నారు. శనివారం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పెదపళ్ళలో ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై చర్చించారు.అనంతరం గ్రామంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.వ్యర్థాల నిర్వహణ అర్థవంతంగా జరిగినప్పుడే పల్లెలు పరిశుభ్రతకు నెలవుగా మారతాయని ఆమె సూచించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజు, పంచాయతీ కార్యదర్శి వేణి, సర్పంచ్ ఏడిద సత్యశ్రీ, సలాది నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ మెహెర్, పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దేవాలయాలు అభివృద్ధి చేస్తాం





- పుష్కరాల ఘాట్ల పరిశీలన
- టెంపుల్ అభివృద్ధిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం
- జిల్లా ఎండోమెంట్ అధికారి(అసిస్టెంట్ కమిషనర్ )కె.ఎల్.సుధారాణి

**వి.ఆర్.పురం పెన్.పవర్.మార్చి 22**

శ్రీరామగిరి,శ్రీ సుందర సీతారాముల దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు,కృషిచేస్తామని జిల్లా ఎండోమెంట్ అధికారి(జిల్లా అసిస్టెంట్ కమిషనర్)కె.ఎల్.సుధారాణి స్పష్టం చేశారు.శనివారం మండలంలో దేవాలయాల సందర్శన,రాబోవు పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు,ఎక్కడెక్కడ పుష్కర ఘాట్ల అవసరమో పరిశీలించారు.శ్రీరామగిరి టెంపుల్ అభివృద్ధి చేయడం కోసం విధివిధనాలపై దృష్టి సారించి నిధులు సమకూరుస్తామని వివరించారు.వడ్డిగూడెం శివాలయాన్ని పుష్కర ఘాట్ల పరిశీలన చేశారు.శ్రీరామగిరి దేవాలయానికి కావల్సిన ఏర్పాట్లు వెంటనే చేస్తామన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు ఆచంట శ్రీనివాస రావు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు బొర్రా నరేష్ కుమార్,ముత్యాల సత్యనారాయణ,ఎండోమెంట్ అధికారిఈ.ఓ,లక్ష్మీకుమార్,సాయిబాబు,ఆలయ ప్రధాన అర్చకులు పురుషోత్తమా చార్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ స్వామిని దర్శించుకున్న ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపాల్ కమిషనర్ : కే మధుసూదన్



**ఆత్రేయపురం పెన్ పవర్ 22:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న 11వ శతాబ్దం నాటి అతి పురాతనమైన ఆలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి గోపాల స్వామి ఆలయం, ఈ ఆలయానికి రాష్ట్రం నుండే కాకుండా దేశ విదేశాల నుండి కూడా భక్తులు తరలివచ్చి ఆ స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు. ఈ స్వామివారిని భక్తులు బదిలీ స్వాముగా పిలుస్తారు. శనివారం స్వామివారి దర్శనానికి విశాఖపట్నం ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ కె. మధుసూదన్ బదిలీ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారి ఏ. శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శాస్త్రంతో సత్కరించారు.

## తాళ్ళపూడి మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 22:**తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు ఆధ్వర్యంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మండలంలోని పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పలు శాఖలలో జరుగు అభివృద్ధి, సమస్యలు, జరగవలసిన పనులు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. వారి వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు, సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. మండలంలోని సర్పంచ్ లను, ఎంపీటీసీ లను, పంచాయతీ సెక్రెటరీ లను గ్రామాల్లో జరుగు పలు విషయాలను అడిగి తెలుసుకుని, సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమణ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తనను తానే రక్షించుకునే శక్తి కావాలి.సి ఐ సురేష్.



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 22:**ప్రతి మహిళ, యువతి తనను తనే రక్షించుకునే శక్తి పొందేందుకు మార్షల్ ఆర్ట్స్ తప్పక నేర్చుకోవాలని మండపేట టౌన్ సీఐ సురేష్ పేర్కొన్నారు. మండపేట శశి విద్య సంస్థల లో శనివారం మార్షల్ ఆర్ట్స్ నిపుణులు, గ్రాండ్ మాస్టర్ తాతపూడి అబ్బులు ఆద్వర్యంలో మహిళా స్వీయ సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో సోషల్ మీడియా ప్రభావం తో ఆకతాయిలు రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. ఒంటరీ గా వున్న సమయంలో ఎవరైనా దుండగులు యువతిపై చెయ్యి వేస్తే తక్షణమే వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు. దీనికి కరాటే వంటి విద్యలు సహకరిస్తాయనీ చెప్పారు. మాస్టర్ అబ్బులు విద్యార్థులకు అర్థం అయ్యే రీతిలో వివిధ విన్యాసాలు చేసి చూపారు.ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమం లో శశి ప్రిన్సిపాల్ జానకి, ఏ ఎస్సై చిన్నారావు, మదర్ థెరీసా సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకులు అబ్బులు, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ చింత పల్లి హరీష్ కుమార్, కానిస్టేబుల్ కొప్పిశెట్టి ఈశ్వరరావు , డి వెంకట రమణ,పోలీసులు విద్యార్థులు, శశి పాఠశాల ఉపాద్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## హజ్ యాత్రీకులకు ఎంబార్ కేషన్ వసతి కల్పించాలి .



**మండపేట. పెన్ పవర్.మార్చ్ 22:**హజ్ యాత్రకు వెళ్లే యాత్రీకుల కోసం గన్నవరం విమానాశ్రయంలో ఎంబార్ కేషన్ ( ప్రత్యేక హజ్ శిబిరాలు) ఏర్పాటు చేయాలని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా కోరారు. శనివారం మండపేట పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్లాడుతూ హజ్ యాత్రికులు హజ్ యాత్ర చేయడానికి విజయవాడ నుండి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రం నుండి వెళ్ళే వారికి ఎంబార్ కేషన్ వసతిని తీసివేయడం ముస్లింలకు అన్యాయం చేసినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్రం ప్రభుత్వం, రాష్ట్రానికి చెందిన పౌర విమాన సహాయశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించి ఎంబార్ కేషన్ వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్రం పునరాలోచన చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా చేపట్టిన వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# కాన్సర్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 22:**కాన్సర్ పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ బి.సింధు సూచించారు. ఏపీ నిట్ లు మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సింధు మాట్లాడుతూ క్యాన్సర్ లో ఎన్నో రకాలున్నాయని, వాటిలో మహిళలను అంతులేని భయానికి గురి చేస్తుంది బ్రెస్ట్ క్యాన్సర్ అని చెప్పారు. ఈ బ్రెస్ట్ క్యాన్సర్ మహిళలకే కాకుండా మగ వారికి కూడా వస్తుందన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా వచ్చే ఈ క్యాన్సర్ మహమ్మారిని మొదటి దశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు. ఏపీ నిట్ వైద్యాధికారి డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ క్యాన్సర్ రకాలు, క్యాన్సర్ రావడానికి గల కారణాలు, వాటి లక్షణాలు, ఆధునిక చికిత్సా విధానాల గురించి వివరించారు. మహిళల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం సింధును ఆచార్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమ బిందు, అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో పొగాకు బేరన్లు దగ్ధం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 22:** జీలుగుమిల్లిలో రెండు వర్జీనియా పొగాకు బేరన్లు శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదంలో దగ్ధం అయ్యాయి. గ్రామానికి చెందిన వంటిపల్లి సౌజన్య బేరన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 18134143, ఒంటిపల్లి అవినాష్ కు చెందిన పొగాకు బేరన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 18134142 ప్రమాదంలో పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రెండు బేరన్లు రూ. 8.00 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోయారు. బ్యారన్లు లతోపాటు, బాదులు, ట్రస్సులు, పొయ్యి సామాగ్రి పొగాకు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం, పొగాకు బోర్డు స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ధర్మవరం గ్రామంలో మురళి రాజు పర్యటన...

**- ట్రస్టు తరపున 10వేల ఆర్థిక సాయం**



**ప్రతిపాడు, పెన్ పవర్, మార్చి 22 :** మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన కట్టొజు ప్రసాద్ కుమార్తె హేమ శ్రీ లక్ష్మి కిడ్నీ ఇన్ఫెక్షన్ తో గత కొన్ని రోజుల నుంచి బాధపడడంతో విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి మురళిరాజు వెళ్లి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం చేసి డాక్టర్స్ ను సంప్రదించి ఏం ఏం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు , పోకనాటి వెంకటేశ్వరరావు , దోమలంక బాబ్జి , నానిపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

**కాకినాడ జిల్లా కిర్లంపూడి పెన్ పెన్ పవర్, మార్చి 22:**జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామానికి చెందిన చిల్లా అప్పాజీ గారి అమ్మగారు చిల్లా కాంతంఇటీవలే స్వర్గస్తులైనారు అని తెలిసి ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో మత్స తిరుపతి రాయుడు, మాదారపు వీరబాబు, గోకేడ ప్రసాద్, సూరపురెడ్డి నరేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మహిళా భద్రత కోసమే శక్తి యాప్





- విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న
- ఎస్సై డి. రామ్ కూమార్

**సీతానగరం, పెన్ పవర్, మార్చి 22:**రాష్ట్ర ప్రభుత్వం మహిళా భద్రత కొరకు శక్తి యాప్ అందుబాటులోకి తీసుకువచ్చిందని, మహిళలు విద్యార్థులు ప్రతి ఒక్కరు మీ ఫోన్లో శక్తి యాప్ ని డౌన్లోడ్ చేసుకుని ఆపద, అత్యవసర సమయంలో తక్షణం సహాయం పొందాలని శక్తి బృందాలు సభ్యులు విద్యార్థినులకు తెలిపారు, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సీతానగరం మండలంలోని పలు పాఠశాల కళాశాలలో శక్తి బృందాలు శక్తియాపపై విద్యార్థినులకు విరివిగా అవగాహన కార్యక్రమాలు, ఆత్మ రక్షణలో భాగంగా శత్రువుల నుండి తమను తాము ఎలా రక్షించు కోవాలో సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ శక్తి టీంలు అధికారుల సిబ్బంది నేర్పించారు, ఈ సందర్భంగా ఎస్సై డి. రామ్ కూమార్ మాట్లాడుతూ విద్యార్థినులు ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లో శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని, ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందవచ్చునని అవగాహన కల్పించారు. డయల్ 112 ఎస్ఓఎస్ బటన్ ఆపద సమయంలో ఉపయోగించుకోవచ్చునని, శక్తి యాప్




ద్వారా లభిస్తున్న సేవలు పోలీసు వారిని సంప్రదించవలసిన వివరాలు ఉంటాయని తెలిపారు, ప్రస్తుతం సమాజంలో విద్యార్థినులకు ఆత్మ రక్షణ ఎంతో అవసరమన్నారు. తమ ఆత్మ రక్షణ లో భాగంగా శక్తి యాప్ ను ఇన్స్టాల్ చేసుకోవడంతో పాటుగా అత్యవసర సమయాలలో శత్రువుల నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ కూడా తెలిసి ఉండాలని అన్నారు,

## రూ.కోటి 50 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ




**ఏలూరు పెన్ పవర్ మార్చి 22 :** అవసరార్థులకు అందించే సాయం అత్యంత ఆనందాన్ని కలిగిస్తోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు కోటి 50 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందించినట్లు వెల్లడించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఏలూరు అసెంబ్లీ నియోజవర్గంలోని 12 మంది బాధితులకు విడుదలైన 4 లక్షల 37వేల 959 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే బడేటి చంటి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ వైద్యసేవలతో పేదవారికి పూర్తి భరోసా కల్పించామన్నారు. దాంతోపాటూ ఉచిత వైద్యసేవల్లోకి రాని వాటికి సైతం ఆర్థిక సాయం అందించి, బాధితుల్లో భరోసా నింపేందుకు కూటమి ప్రభుత్వాధినేతలు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అవసరార్థులకు సాయం అందిస్తున్నారన్నారు. అతితక్కువ కాలంలోనే కోటి 50 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని ఏలూరు నియోజకవర్గంలోని బాధితులకు అందించిన ఘనతను సైతం కూటమి ప్రభుత్వం దక్కించుకుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే తానిచ్చిన నినాదాన్ని అందుకున్న అనేక మంది దాతలు సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. తాజాగా ఏలూరు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దివ్వెల జయబాబు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు వేమా కోటేశ్వరరావులు అందించిన 20వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కూడా ఎమ్మెల్యే ఈ సందర్భంగా బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కార్యదర్శి రెడ్డి నాగరాజు, కార్పొరేటర్ కర్రి శ్రీనివాస్, నాయకులు బెల్లపుకొండ కిషోర్, నెరుసు గంగరాజు, తంగిరాల సురేష్, మారం అను తదితరులు పాల్గొన్నారు.

# మందపల్లి శనీశ్వర స్వామికి అధిక సంఖ్యలో తైలాభిషేకములు




**కొత్తపేట, పెన్ పవర్, మార్చి22:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర శనీశ్వర స్వామి వారి దేవస్థానం నకు శనివారం భక్తులు పోటేత్తారు, భక్తులు శాస్త్రోక్తంగా తైలాభిషేకములు నిర్వహించుకుని స్వామి వారి కృప ,కటాక్షములు కలగాలని అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు ఆలయంలో ఏర్పాటు చేసిన స్వామి వారి అన్న





ప్రసాదం స్వీకరించారు.భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయ కార్య నిర్వహణ అధికారులు భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినారు.ఈ సందర్భంగా శనివారం తైలాభిషేకములు ద్వారా 1లక్షా70వేల4వందల90రూపాయలు, అన్న ప్రసాదం విరాళాలుగా 34వేల8వందల15 రూపాయలు మొత్తం వెరసి ఆలయానికి 2,లక్షల5వేల3వందల5 రూపాయలు ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి ఉపకమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు ఒక ప్రకటన లో తెలిపారు.

## వేసవి తీవ్రతను తట్టుకోవడానికి కార్యచరణ




**సీతానగరం, పెన్ పెన్ పవర్, మార్చి 22:**సీతానగరం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేసవిలో ఎండ తీవ్రత వడగాల్పుల నుంచి ప్రజలను రక్షించడంతోపాటు పంటలు పశువులను
కాపాడుకునేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని మండల అధికారులుతో సచివాలయ సిబ్బందికి
పంచాయతీకార్యదర్శులకు సమీక్ష నిర్వహించారు,ఈ సందర్భంగా మండల తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి అన్నారు, అన్ని గ్రామ పంచాయతీలలో త్రాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలన్నారు. ప్రభుత్వం ఆస్పత్రులలో అంగన్వాడి కేంద్రాల్లో అత్యవసరం మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు, వడగాలపల్లి నుంచి రక్షించుకోవడానికి తీసుకుని ముందస్తు కార్యచరణ పై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు, సచివాలయ సిబ్బందికి పలు సూచనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో యం. భారతి, వ్యవసాయ శాఖ అధికారి కే సూర్య రమేష్, డాక్టర్ ఏవీకే చైతన్య, హౌసింగ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులక పాల్గొన్నారు,

## విద్యుత్ సబ్ స్టేషన్లో కొండచిలువ కలకలం





**గోకవరం, పెన్ పవర్, మార్చి 22 :** మండలంలోని బావాజీపేట గ్రామం వద్దనున్న 220కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో కొండచిలువ కలకలం రేపింది. విధి నిర్వహణలో భాగంగా శనివారం ఉదయం సిబ్బంది సబ్ స్టేషన్ యార్డ్ నందు తనిఖీ చేస్తున్న సమయంలో చిన్నపాటి జంతువును మింగిన సుమారు పది అడుగుల కొండచిలువ కనిపించింది. దీంతో భయకంపితులైన సిబ్బంది కార్యాలయానికి వచ్చి అధికారులకు తెలియజేశారు. అధికారులు రాజమహేంద్రవరం అటవీ శాఖ అధికారులకు ఫోన్లో సమాచారం ఇవ్వగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భాస్కర్ కృష్ణ స్నేక్ క్యాచర్ ను వెంటబెట్టుకొని విద్యుత్ సబ్ స్టేషన్ కు వచ్చారు. కొండచిలువను పట్టుకునే సమయంలో మింగిన కుందేలును కొండచిలువ కక్కి వేయడం జరిగింది. కొండచిలువ విద్యుత్ సబ్ స్టేషన్ కాంపౌండ్ వాల్ క్రింది భాగంలోకి వెళ్లిపోవడంతో అతి కష్టంగా స్నేక్ క్యాచర్ ఎఫ్ ఎస్ ఓ భాస్కరకృష్ణలు శ్రమించి కొండచిలువను పట్టుకోవడం జరిగింది. దీంతో విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పట్టుకున్న కొండచిలువను నీరు లభ్యమయ్యే దండంగి రిజర్వ్ ఫారెస్ట్ నందు విడిచిపెట్టినట్లు భాస్కర్ కృష్ణ తెలిపారు.

# 24 న కళాకారుల సంఘ సభ

**జబర్దస్త్ అప్పారావు రాక**

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 22:**రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 154వ నెలవారీ సభ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని గీతా మందిరంలో ఈ నెల 24వ తేదీ సోమవారం రాత్రి నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారి మాస బాబురావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నందమూరి సర్పంచి శనగన వరలక్ష్మి, రాంబాబు దంపతులకు గౌరవ సత్కారం, సినీ, టీవీ, నాటక రంగ హాస్యనటుడు జబర్దస్త్ అప్పారావు కు కళా పురస్కారం, స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పర్యవేక్షకుడు దొంతల విజయకుమార్ కు ఉద్యోగ సేవా పురస్కారం అందజేయనున్నట్టు వివరించారు. రెండు శస్త్ర చికిత్సలు చేయగా అనారోగ్యం, పేదరికంతో ఇబ్బంది పడుతున్న రంగస్థల నటి జి. నాగమణికి ఆర్థిక సత్కారం చేస్తున్నారు. శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. జబర్దస్త్ అప్పారావు బృందం హాస్యవల్లరి, స్థానిక కళాకారులు సంగీత విభావరి నిర్వహిస్తారు.

## సీనియర్ జర్నలిస్టు చింతం వెంకటేశ్వరరావు మృతి



**కొత్తపేట, పెన్ పవర్, మార్చి22:**కొత్తపేట నియోజకవర్గంలో సుధీర్ఘ కాలం పాటు జర్నలిస్టుగా పనిచేసి పలువురికి మార్గదర్శకంగా నిలిచిన చింతం వెంకటేశ్వరరావు శనివారం మృతి చెందారు.ఆయన కొత్తపేట సమితి మాజీ అధ్యక్షులు చింతం వెంకట రామయ్య రెండో కుమారుడు,మందపల్లి మాజీ సర్పంచ్ చింతం కృష్ణ సోదరుడు ఆయన మృృతి పాత్రికేయ మిత్రులకు తీరని లోటుఅని, కొత్తపేట, రావులపాలెం మండలాలు చెందిన పాత్రికేయ మిత్రులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మూడు దశాబ్దాల పాటు ఈనాడు ,ఆంధ్రజ్యోతి పత్రిక లలో విలేకరిగా వార్తా రూపంలో విశిష్ట సేవలు అందించారు,సమాజ సేవలో భాగమయ్యారు.వెంకటేశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం హైదరాబాద్ లో తన కుమార్తె నివాసంలో మృతి చెందారు.

# రాధా... రాం...రాం..

**విజయవాడ, మార్చి 22, పెన్ పవర్:**
వంగవీటి రాధా.. ఈ పేరు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చాలా ఫేమస్. అందుకు కారణం ఆయన తండ్రి రంగా. కాపుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన రంగా.. దారుణ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన రాధా.. ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత ఏ పదవీ రాలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రాజకీయ రాజధాని విజయవాడ. అలాంటి బెజవాడలో రాజకీయంగా చక్రం తిప్పింది వంగవీటి కుటుంబం. వంగవీటి రాధా (రంగా సొదరుడు) హత్య తర్వాత విజయవాడ రాజకీయం పూర్తిగా మారిపోయింది. రంగా ప్రవేశంతో వేడెక్కింది. 1985లో రంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో.. రంగా జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రంగా జైల్లో ఉండగానే.. 1988 జులై 10న జరిగిన కాపునాడు సభలో ఆయనను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఆ తర్వాత జైలు నుంచి విడుదలైన రంగా.. జనచైతన్య యాత్ర చేసి ఎన్.టి.రామారావు ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. పోలీసులు ఆధిపత్యం చెలాయిస్తున్నారని పోరాడారు. పేదల కోసం, బలహీన వర్గాల కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. విజయవాడలోని గిరిపురంలోని పేదల ఇళ్ల పట్టాల కోసం ఆయన నిరాహార దీక్ష చేశారు. కాపు సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నించారు. 1988 డిసెంబర్ 26న పేదల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న రంగాను.. ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. ఆయన హత్య తర్వాత కోస్తాంధ్రలో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. కేసులు, అరెస్టులు, గొడవలు, ధర్నాలు జరిగాయి. చాలా రోజుల తర్వాత రంగా కుమారుడు రాధా రాజకీయ రంగప్రవేశం చేశారు. 2004లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు2009లో విజయం దక్కలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకు జగన్ సారథ్యంలోని వైసీపీలో చేరారు వంగవీటి రాధా. 2014లోనూ అదృష్టం వరించలేదు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. అప్పుడు ఎక్కడా పోటీ చేయలేదు. పార్టీ అధికారంలోకి వస్తే.. ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. కానీ.. టీడీపీ అధికారంలోకి రాలేదు. ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదు. 2019 నుంచి 2024 వరకూ ఆయన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎక్కడా పోటీ చేయలేదు. కానీ.. పార్టీకోసం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. ముఖ్యంగా కాపులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రాధా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఇక రాధాకు పదవీ ఖాయం అని ఆయన అనుచరులు అనుకున్నారు. మొదటి నామినేటెడ్ పోస్టు వస్తుందని ఆశించారు. రాలేదు. ఆ తర్వాత రాజ్యసభకు పంపుతారనే ప్రచారం జరిగింది. అదీ కుదరలేదు. ఇక ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాధాకు ఎమ్మెల్యే కోటాలో





అవకాశం వస్తుందని ఊహించారు. అదీ జరగలేదు. దీంతో ఆయన అనుచరులు.. తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే టాక్ ఉంది. ఇన్నాళ్లుగా ఏ పదవి లేదని.. ఇప్పుడు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఇవ్వడం లేదని రాధా అనుచరులు ప్రశ్నిస్తున్నారు. అటు రాధా కూడా ఆయనకు కనీస గౌరవం దక్కలేదని, తన సేవలను గుర్తించలేదని తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఏ పార్టీలోకి వెళ్లినా ఇదే పరిస్థితి ఉంటుందని భావించిన రాధా.. రాజకీయాలకు పూర్తిగా గుడ్ బై చెప్పే యోచనలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య రంగా, రాధా మిత్రమండలి సమావేశంలో కూడా తీవ్ర నైరాశ్యంతో మాట్లాడినట్టు సోషల్ మీడియాలో పోస్టులు వచ్చాయి. దీంతో ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.. 'రాధా రాజకీయాలకు ఎందుకు గుడ్ బై చెప్తారు.. అలాంటిది ఏం లేదు. ఆయన చాలా కంఫర్ట్‌గా ఉన్నారు. రాధాకు ఎప్పుడు ఏ పదవి ఇవ్వాలో పార్టీ నిర్ణయిస్తుంది. అప్పటివరకు ఓపికగా ఉంటాం. కొందరు కావాలని తప్పుడు చేస్తున్నారు. రాధా రాజకీయాల్లోనే ఉంటారు. ఆ మధ్య కాస్త అనారోగ్య సమస్యల వల్ల యాక్టివ్‌గా లేరంతే' అని రాధా మిత్రుడు చెప్పారు.

# విశాఖపట్టణం కోసం మాస్టర్ ప్లాన్

**విశాఖపట్టణం, మార్చి 22, పెన్ పవర్:**
విశాఖపట్నం.. వేగంగా అభివృద్ధి చెందే నగరం. అందుకే ప్రభుత్వం వైజాగ్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. తాజాగా మంత్రి నారాయణ విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. 4 నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్టు స్పష్టం చేశారు. నాలుగు నెలల్లో విశాఖపట్నం మహా నగరపాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని.. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై సచివాలయంలో ఆయన అధికారులు, విశాఖపట్నం ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

'మే నెలాఖరులోగా విశాఖపట్నం మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించాం. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించాం. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించాం. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయి. విశాఖలో 600కు పైగా టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించాం. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేస్తాం. వైసీపీ హయాంలో మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగింది' మంత్రి నారాయణ ఆరోపించారు.

6 ముఖ్యమైన అంశాలు..

1. విశాఖపట్నం అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ కొత్త విజన్‌ను రూపొందించింది.
2. విశాఖపట్నంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నారు.



3. విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల అసెంబ్లీలో రోడ్ల అభివృద్ధి గురించి ప్రశ్నలు వేశారు.
4. విశాఖపట్నం మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయని, 4 నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. 5. విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) రూపొందించి, అమలు చేస్తున్న మాస్టర్ ప్లాన్–2041పై కొత్త ప్రభుత్వం దృష్టిసారించింది.
6. విశాఖపట్నం, భీమునిపట్నం, భోగాపురం, విజయనగరం, అనకాపల్లి, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాలు కొనుగోలు చేసిన వైసీపీ నేతలు వాటికి భవిష్యత్తులో మేలు జరిగేలా మాస్టర్ ప్లాన్‌ను మార్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

విశాఖ అభివృద్ధికి ఏం చేయాలి..

మెరుగైన రహదారులు, వంతెనలు, ప్రజా రవాణా వ్యవస్థను నిర్మించాలి. నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచాలి. విమానాశ్రయం, ఓడరేవులను విస్తరించాలి. ఐటీ, ఫార్మాస్యూటికల్స్, పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలి. విశాఖపట్నాన్ని ఒక ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలి.

ప్రోత్సాహం ఇవ్వాలి..

విశాఖపట్నం సహజ అందాలను, చారిత్రక ప్రదేశాలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. పర్యాటకుల కోసం మెరుగైన వసతి, రవాణా సౌకర్యాలు కల్పించాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలి. కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలి. చెట్లు నాటడం, పచ్చదనాన్ని పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. అప్పుడు విశాఖ తొందరగా అభివృద్ధి చెందుతుందని నిపుణులు చెబుతున్నారు.

# చెరువుల తవ్వకాలకు బ్రేక్...

**కాకినాడ, మార్చి 22, పెన్ పవర్:**
ఒకప్పుడు ఆహ్లాదకరమైన సువిశాల సాగర తీరం ఉండేది. సునామీ, తుపాన్లు వంటి విపత్తుల నుంచి కాపాడేలా ఇసుక తెన్నెలు పుష్కలంగా కనపడేవి. కానీ ఇప్పుడు కనుచూపు మేరలో చెరువులే కనిపిస్తున్నాయి. తీరం వెంబడి పచ్చని గోడలా సరుగుడు తోటలతో గ్రీన్ బెల్ట్ ఉండేది. కానీ ఇప్పుడు మొత్తం ఆక్వా కాలుష్యంతో నిండిపోయింది. ఏకంగా సముద్రానికి ఆనుకుని మరీ చెరువులు తవ్వేయడం ఆందోళనకరంగా మారింది. ఈ అక్రమ కార్యకలాపాల వల్లనే సముద్రకోతకు గురి అవుతోంది. సీఆర్‌జడ్ పరిధి నానాటికీ ముందుకు చొచ్చుకు వచ్చే పరిస్థితి ఉత్పన్నమైంది. విచిత్రమేంటంటే సీఆర్‌జడ్ పరిధిలోకి వచ్చే ఈ ఆక్వా చెరువులకు ఎటువంటి అనుమతులు లేవు. అయినా ప్రభుత్వం అందించే సబ్సిడీ విద్యుత్తు సరఫరా పుష్కలంగా లభిస్తోంది. ఆక్వా చెరువుల దందాపై కొందరు జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో గ్రీన్ ట్రైబ్యునల్ సభ్యులు అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండల పరిధిలోని అంతర్వేదిలో పర్యటించారు. స్వయంగా అక్కడ జరిగే అక్రమాలను సభ్యులు పరిశీలించారు. తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తీరం వెంబడి అక్రమంగా తవ్వేసిన ఆక్వా చెరువులను ధ్వంసం చేసి పూడ్చాలని ఆదేశించారు. లేకుంటే స్థానిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందించిన జిల్లా యంత్రాంగం ఆదిశగా చర్యలకు ఉపక్రమించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అంతర్వేది నుంచి తుని మండలం అద్దరిపేట వరకు సముద్ర తీరం విస్తరించి ఉంది. ఇందులో అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా విస్తరించి ఉన్న సముద్రతీరం వెంబడి విచ్చలవిడిగా చెరువులు తవ్వకాలు చేసి ఆక్వాసాగు చేస్తున్నారు. ప్రధానంగా అంతర్వేది గ్రామ పరిధిలో తీరప్రాంతం మొత్తం ఆక్వాసాగుగా మారిపోయింది. ఈ చర్యల వల్ల భారీగా తీరం కోతకు గురవుతోంది. ఈ అక్రమ ఆక్వా చెరువులపై జిల్లా అధికారులకు ఎన్నోసార్లు ప్రజలు ఫిర్యాదు చేశారు. చెరువులు ధ్వంసం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయోజం లేకపోవడంతో రాజోలు ప్రాంతానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ యనుమల రాజా గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేశారు. హైకోర్టును కూడా ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ట్రైబ్యునల్ క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్

బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. అంతర్వేది సముద్ర తీరం మొత్తం ఆక్వాపరం కావడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇప్పుడు తాజాగా జిల్లా కలెక్టరు, ఎస్పీలకు ఆక్వాచెరువులను ధ్వంసం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు తక్షణ చర్యలకు ఉపక్రమించారు. అయితే కొందరు దీనిని అడ్డుకోవడంతో అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో చెరువుల ధ్వంసం చేస్తున్నారు. అంతర్వేది సముద్రతీర ప్రాంతంలోనే కాకుండా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల పరిధిలోని తీరం వెంబడి ఉన్న ఆక్వాచెరువులు ధ్వసం చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. కోనసీమవ్యాప్తంగా సఖినేటిపల్లితోపాటు మలికిపురం, మామిడికుదురు, అల్లవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ.పోలవరం, తాళ్లరేవు మండలాల పరిధిలో తీరానికి ఆనుకుని ఉన్న అక్రమ ఆక్వాచెరువులు ధ్వంసం చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు..

# టీడీపీ గూటికి రాపాక



**విజయవాడ, మార్చి 22, పెన్ పవర్:** జనసేన పార్టీ తొలి ఎమ్మెల్యేగా నెగ్గి తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా గుర్తింపు పొందిన రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ప్రస్తుతం దారెటు..? ఆయన ఏ పార్టీ వైపు చూస్తున్నారు. ఇప్పుడు కోనసీమలో ఇదే చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఆయన కదలికలు గమనిస్తున్న పలువురు ఆయన టీడీపీ నాయకులతో టచ్‌లో ఉన్నారననే టాక్ ఆసక్తిగా మారింది. రాజోలు నియోజకవర్గంలో టీడీపీకి సరైన నాయకుడు లేకపోవడం ఈ ప్రచారనికి మరో కారణంగా కనిపిస్తోంది. రాజోలులో వ్యక్తిగత ఓటు బ్యాంకు కలిగిన నాయకునిగా గుర్తింపు ఉన్న రాపాక వరప్రసాదరావుకు ఇప్పుడు ఇదే అంశం కలిసొచ్చే అవకాశాలున్నాయని పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతోంది. రాజోలు నియోజకవర్గంలో టీడీపీ ఇంచార్జ్‌గా ఉన్న గొల్లపల్లి సూర్యారావు మొన్నటి సాధారణ ఎన్నికలకు ముందు టీడీపీకి షాకు ఇచ్చి వైసీపీలో చేరి టిక్కెట్టు దక్కించుకున్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేన పార్టీకి ఏకైన ఎమ్మెల్యేగా గెలుపొందిన రాపాక జనసేనకు షాక్ ఇచ్చి వైసీపీలో గూటికి చేరారు. 2024లో వైసీపీ టికెట్టు తనదే అనుకున్న సమయంలో ఎన్నికలకు ముందు వైసీపీలో చేరిన గొల్లపల్లికి అసెంబ్లీ టికెట్టు ఇచ్చి రాపాకకు వైసీపీ షాక్ ఇచ్చింది. అయితే అమలాపురం ఎంపీ టికెట్టు ఇచ్చినా అయిష్టతతోనే ఆయన పోటీలో ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. ఎన్నికల అనంతరం ఆయన జగన్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ వైసీపీకు గుడ్‌బై చెప్పారు. గొల్లపల్లి వైసీపీకి వెళ్లిపోవడంతో అప్పటి నుంచి రాజోలులో టీడీపీకి నాయకుడు లేడు. ఇప్పుడు రాపాక చూపులు టీడీపీ వైపు పడటం వెనుక కారణమిదే అంటున్నారు. రాజోలులో టీడీపీకి ఇంచార్జ్ లేకపోవడం రాపాకకు కలిసొచ్చే అంశమని, రాపాక రాకకు మార్గం సుగమం అవుతుందంటున్నారు. మొన్నటి సాధరణ ఎన్నికల తరువాత వైసీపీకి గుడ్‌బై చెప్పిన రాపాక వరప్రసాదరావు టీడీపీ కీలక నేతలతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు తదితరులను కలిసినట్లు టాక్. ప్రస్తుతం రాపాక ఎటూ వెళ్లక సైలెంట్‌గా ఉన్నా కూడా ఆయన మాత్రం టీడీపీలోకి చేరేందుకు అన్ని ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారని మాత్రం స్థానికంగా తీవ్రంగా చర్చజరుగుతోంది.. టీడీపీలోకి రాపాక రాకను జనసేన ఓకే చెబుతుందా లేకుంటే వ్యతిరేకిస్తుందా అనేది మాత్రం క్లారిటీ లేదు. గెలిచిన వ్యక్తికి సరైన ప్రాధాన్యత ఇస్తే వెళ్లిపోవడంతో ఆయనపై జనసేన చాలా కోపంతో ఉంది. ఇప్పుడు అలాంటి వ్యక్తిని టీడీపీలోకి చేరనిస్తారా అనేది తేలాల్సిన అంశం. కూటమి పార్టీల్లో నాయకుల చేరికలు పరస్పర అంగీకారంతోనే సాగుతున్నాయనే టాక్ ఒకటి ఉంది. అందుకే చాలా మంది వైసీపీ నేతలు వివిధ పార్టీల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్నప్పటి మిత్ర పక్షాల నుంచి గ్రీన్ సిగ్నల్ లేకపోవడం ఒక కారణ. ఆయా నియోజకవర్గాల్లో ఉన్న పరిస్థితులు రెండో కారణంగా కనిపిస్తోంది. ఇప్పుడు రాపాక విషయంలో ఏం జరుగుతుందో చూడాలి

# ఆపరేష్ గరుడ...

**కడప మార్చి 22, పెన్ పవర్:** ఏపీలో మెడికల్ షాపులపై అధికారులు కొరడా ఝళిపిస్తున్నారు. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై దాడులు జరుగుతున్నాయి. మెడికల్ షాపులతో పాటు ఏజెన్సీలపైనా దాడులు కొనసాగిస్తున్నారు. ఈగల్ టీమ్, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, లోకల్ పోలీసులతో పాటు డ్రగ్ కంట్రోల్ బృందాలు సంయుక్తంగా సోదాలు చేపడుతున్నారు. దాదాపు 100 బృందాలు ఏపీ వ్యాప్తంగా తనిఖీలు, దాడులు చేస్తున్నాయి. విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, శ్రీసత్యసాయి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం, కడప, ఒంగోలు, విజయవాడల్లో విజిలెన్స్, ఈగల్, డ్రగ్ అధికారులు సోదాలు నిర్వహించారు. దాదాపు 100కు పైగా బృందాలతో మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డ్రగ్స్‌కు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా.. 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. ఆపరేషన్ గరుడ అనేది ఆంధ్రప్రదేశ్ లోని వివిధ నేరాలను అరికట్టడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం. ఇది ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి పెడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ వాడకం, అమ్మకం పెరగడం వల్ల యువత చెడిపోతున్నారు. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "ఆపరేషన్ గరుడ" పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ సరఫరాను అరికట్టడానికి, డ్రగ్స్ వాడేవారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ షాపులలో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం, ఇతర డ్రగ్స్ అమ్మడం వంటి వాటిపై దాడులు చేసి, తనిఖీలు చేస్తున్నారు. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం నేరం. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940 ప్రకారం.. కొన్ని రకాల మందులను వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం చట్టవిరుద్ధం. ఇలాంటి మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే.. అమ్మిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో, మందులు కొన్న వ్యక్తిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ చట్టం కింద, కొన్ని రకాల మందులు మాత్రమే ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడానికి అనుమతి ఉంది. వీటిని ఓవర్ ది కౌంటర్ మందులు అంటారు. ఈ మందులు సాధారణంగా జ్వరం, తలనొప్పి, జలుబు వంటి చిన్న ఆరోగ్య సమస్యలకు ఉపయోగిస్తారు. అయితే, కొన్ని రకాల మందులు మాత్రం తప్పనిసరిగా వైద్యుడి ప్రిస్క్రిప్షన్ తోనే కొనాలి. వీటిలో యాంటీబయాటిక్స్, యాంటీవైరల్స్, యాంటీఫంగల్స్, యాంటీడిప్రెసెంట్స్, యాంటీసైకోటిక్స్, పెయిన్ కిల్లర్స్, స్టెరాయిడ్స్, హార్మోన్ థెరపీ మందులు మొదలైనవి ఉన్నాయి.

# కర్ణాటకలో లైంగిక విద్య...
## వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు..

**బెంగళూరు, మార్చి 22, పెన్ పవర్:** పాఠశాల స్థాయి విద్యకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు లైంగిక విద్యను ప్రవేశపెట్టనుంది. కౌమారదశలో ఉన్న విద్యార్థులకు శారీరక భావోద్వేగ ,హార్మోన్ల మార్పులు గురించి కనీస పరిజ్ఞానం ఉండాల్సిన అవసరముందని ప్రభుత్వం స్పష్టంచేసింది. దీంతో పాఠశాలల్లో లైంగిక విద్యను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రంగా కర్ణాటక రాష్ట్రం నిలిచింది. వీటితోపాటు సైబర్ పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పాఠశాల విద్యలో 8వ తరగతి నుంచి 12వ తరగతుల విద్యార్థులకు లైంగిక విద్యను వచ్చే విద్యాసంవత్సరం నుంచి బోధించనున్నట్లు కర్ణాటక విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. విద్యార్థుల్లో కౌమార దశలో చోటుచేసుకునే శారీరక, భావోద్వేగ, హార్మోన్ల మార్పుల గురించి అవసరమైన జ్ఞానాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వైద్య నిపుణుల ద్వారా వారానికి రెండుసార్లు లైంగిక విద్య తరగతులు నిర్వహించనున్నాట్లు మంత్రి చెప్పారు. ఏడాదికి రెండుసార్లు విద్యార్థులు ఆరోగ్యం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది విద్యార్థులకు పరిశుభ్రత, అంటు వ్యాధులు, డ్రగ్స్ వినియోగం, ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తారని చెప్పారు. లైంగిక విద్యతో పాటు.. డిజిటల్ ఎడిక్షన్, ప్రీమెచ్యూర్ సెక్సువల్ యాక్టివిటీ, టీనేజ్ ప్రెగ్నెన్సీ వంటి సమస్యలపై ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు నైతిక విద్య సబ్జెక్టును తప్పనిసరి చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వారానికి రెండుసార్లు సెషన్‌లు నిర్వహించే అవకాశం ఉంది. ఈ పాఠ్యాంశాలు సమగ్రత, నిజాయితీ,సహనం వంటి విలువలను విద్యార్థుల్లో అలవర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు

# హమ్మయ్య వర్షం తగ్గింది.. కేకేఆర్, ఆర్సీబీ మ్యాచ్‌కు లైన్ క్లియర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ కు ప్రారంభ మ్యాచ్ కు ముందు అభిమానులకు ఒకటే టెన్షన్. వర్షం కారణంగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరగాల్సిన తొలి మ్యాచ్ రద్దవుతుందేమోనని భయపడ్డారు. నేడు (మార్చి 22) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరగబోతున్న ఈ మ్యాచ్ కు ప్రస్తుతం ఎలాంటి వర్షం లేదు. రెండు మూడు గంటలుగా ఇక్కడ వర్షం పడలేదు. మబ్బులు కూడా లేకపోగా.. పిచ్ పై కప్పి ఉంచిన కవర్స్ కూడా తీసేసారు. దీంతో ఓపెనింగ్ సెర్మనీతో పాటు మ్యాచ్ జరగడం ఖాయంగా కనిపిస్తుంది. సీజన్ లో ఇదే తొలి మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ రద్దు వర్షం కారణంగా రద్దు కాకూడదని క్రికెట్ ప్రేమికులు భావిస్తున్నారు.

ఈడెన్ గార్డెన్స్ దగ్గర శనివారం ఉదయం కూడా నల్లటి మేఘాలు దట్టంగా కమ్ముకుని, చిరు జల్లులు కురవడంతో ఐపీఎల్ అభిమానులు మ్యాచ్ జరుగుతుందో, లేదో అని టెన్షన్ పడ్డారు. అంతకముందు రెండు రోజులు కోల్ కతా లో భారీ వర్షాలు కురవడంతో ఈ మ్యాచ్ జరగడంపై అనుమానాలు నెలకొన్నాయి. కానీ.. శనివారం (మార్చి 22) మధ్యాహ్నం 12 తర్వాత వాతావరణం పూర్తిగా మారిపోయింది. వాన కళ పోయి ఎండ రావడంతో కేకేఆర్, ఆర్సీబీ ఫ్యాన్స్ ఖుష్ అయ్యారు. ఇప్పటికీ ఎలాంటి వర్ష సూచనలు లేకపోవడంతో మ్యాచ్ కు వరుణుడు గండం లేనట్టు తెలుస్తుంది.

ప్రతి సీజన్ కు మాదిరి మ్యాచ్ కు ముందు గ్రాండ్ గా ఓపెనింగ్ సెర్మనీ జరగనుంది. కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ ఓపెనింగ్ సెర్మనీ వేడుకలకు సిద్ధమైంది. షారూఖ్ తో ఇండియా టాప్ సింగర్లు శ్రేయా ఘోషల్, కరణ్ ఔజ్లా తమ పాటలతో ఫ్యాన్స్ ను ఉర్రుతలూగించనున్నారు. బాలీవుడ్ బ్యూటీ దిశా పటానీ తన డ్యాన్స్ తో అభిమానులకి కిక్ ఇవ్వనుంది. సాయంత్రం 6 గంటల నుంచి వేడులకు ప్రారంభమవుతాయి. 7 గంటలకు టాస్.. 7:30 నిమిషాలకు మ్యాచ్ జరుగుతుంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్,జియో హాట్ స్టార్ లో ఈ మ్యాచ్ లైవ్ చూడొచ్చు. సొంత గడ్డ కావడంతో ఈ మ్యాచ్ లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫేవరేట్స్ గా బరిలోకి దిగుతుంది.

# ఓపెనర్లుగా కోహ్లీ, సాల్ట్.. మిస్టరీ స్పిన్నర్లతో కేకేఆర్.. ఇరు జట్ల ప్లేయింగ్ 11 ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో తలపడబోతుంది. శనివారం (మార్చి 22) కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా రెండు జట్లు సమరానికి సిద్ధమవుతున్నాయి. కేకేఆర్ డిఫెండింగ్ ఛాంపియన్స్ కావడం.. ఆర్సీబీకి బ్రాండ్ ఇమేజ్ ఉండడంతో ఈ మ్యాచ్ కు భారీ హైప్ నెలకొంది. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్,జియో హాట్ స్టార్ లో ఈ మ్యాచ్ లైవ్ చూడొచ్చు. సొంత గడ్డ కావడంతో ఈ మ్యాచ్ లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫేవరేట్స్ గా బరిలోకి దిగుతుంది. 7 గంటలకు టాస్.. 7:30 నిమిషాలకు మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్ కు ముందు ఇరు జట్ల ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం.

**ఓపెనర్లుగా కోహ్లీ, సాల్ట్:**

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తమ తొలి మ్యాచ్ లో ఎలాంటి ప్లేయింగ్ 11 తో బరిలోకి దిగబోతుందో ఆసక్తికరంగా మారింది. ఓపెనర్లుగా కోహ్లీ, ఇంగ్లాండ్ విధ్వంసకర వీరుడు సాల్ట్ దిగడం ఖాయమైపోయింది. మూడో స్థానంలో కెప్టెన్ పటిదార్ బ్యాటింగ్ కు వస్తాడు. జితేష్ శర్మ, లివింగ్ స్టోన్,టిమ్ డేవిడ్ మిడిల్ ఆర్డర్ లో బ్యాటింగ్ భారాన్ని మోయనున్నారు. క్రునాల్ పాండ్య ఆల్ రౌండర్ గా బరిలోకి దిగుతాడు. ఫాస్ట్ బౌలర్లుగా భువనేశ్వర్ కుమార్, జోష్ హాజిల్‌వుడ్, యష్ దయాల్ తుది జట్టులో ఉండడం ఖాయం. ఏకైక స్పిన్నర్ గా సుయాష్ శర్మ ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. ఇంపాక్ట్ ప్లేయర్ గా దేవ్‌దత్ పడిక్కల్ బరిలోకి దిగొచ్చు.

**మిస్టరీ స్పిన్నర్లతో బలంగా కోల్‌కతా:**

సొంతగడ్డపై మ్యాచ్ జరుగుతుండడంతో ఈ మ్యాచ్ లో కేకేఆర్ గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఓపెనర్లుగా డికాక్ తో పాటు సునీల్ నరైన్ ఓపెనింగ్ చేయనున్నారు. మూడో స్థానంలో కెప్టెన్ అజింక్య రహానే బ్యాటింగ్ కు వస్తాడు. రూ. 23 కోట్ల వీరుడు వెంకటేష్ అయ్యర్ నాలుగో స్థానంలో వచ్చే అవకాశాలు ఉన్నాయి. రింకూ సింగ్, రస్సెల్, రమణ్ దీప్ సింగ్ మిడిల్ ఆర్డర్ లో వస్తారు. ఫాస్ట్ బౌలర్లుగా స్పెన్సర్ జాన్సన్, నోర్జ్ లలో ఒకరికి ఛాన్స్ దక్కనుంది. వైభవ్ అరోరా, హర్షిత్ రాణా మరో ఇద్దరు భారత పేసర్లతో కేకేఆర్ పటిష్టంగా కనిపిస్తుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్ గా వరుణ్ చక్రవర్తి బరిలోకి దిగనున్నాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా యువ ప్లేయర్ అంగ్క్రిష్ రఘువంశీకి ఛాన్స్ దక్కొచ్చు.

**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తుది జట్టు (అంచనా) :**

ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పాటిదార్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హాజిల్‌వుడ్, యష్ దయాల్, సుయాష్ శర్మ/రశిఖ్ దార్ సలాం

**కోల్‌కతా నైట్ రైడర్స్ తుది జట్టు (అంచనా):**

సునీల్ నరైన్, క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), అజింక్య రహానే (కెప్టెన్), వెంకటేష్ అయ్యర్, అంగ్క్రిష్ రఘువంశీ, రింకు సింగ్, ఆండ్రీ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, స్పెన్సర్ జాన్సన్, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి

# ఆదివారం ( మార్చి 23 ) ఉప్పల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్.. భారీగా బ్లాక్ టికెట్లు స్వాధీనం




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ వచ్చేసింది.. ఐపీఎల్ సీజన్ 18 ( మార్చి 22 ) ప్రారంభం కానుంది. కోల్కతా నైట్ రైడర్స్ ( , రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ( మధ్య జరిగే మ్యాచ్ తో ఈ సీజన్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా.. ఆదివారం ( మార్చి 23 ) హైదరాబాద్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ , రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఉప్పల్ స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్ కోసం బ్లాక్ అమ్ముతున్నారు కేటుగాళ్లు. ఉప్పల్ మెట్రో స్టేషన్ దగ్గర బ్లాక్ టికెట్లు అమ్ముతున్న భరద్వాజ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు ఎస్ఓటీ పోలీసులు. భరద్వాజ్ దగ్గర ఐపీఎల్ బ్లాక్ టికెట్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఓటీ.. ఉప్పల్ పోలీసులకు అప్పగించారు.కాగా.. నేడు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగే తొలి మ్యాచ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సాయంత్రం 6 గంటలకు ఓపెనింగ్ సెర్మనీ ఘనంగా జరగనుంది.

చెరో ఐదుసార్లు చాంపియన్లుగా నిలిచిన చెన్నై, ముంబైతో పాటు ఇతర జట్లు కూడా ఈసారి తమ సత్తా చూపేందుకు సర్వం సిద్ధం చేసుకున్నాయి. ఓవరాల్‌గా 10 జట్లు.. 65 రోజులు.. 74 మ్యాచ్‌లతో.. 13 నగరాలకు మినీ క్రికెట్ పండగ రాగా.. ప్రపంచ వ్యాప్తంగా ఉండే క్రికెట్ ఫ్యాన్స్‌ను కనువిందు చేసేందుకు స్వదేశీ,విదేశీ స్టార్లు కూడా రెడీ అయ్యారు.



నాక్షి చౌదరి గ్లామరస్ మెటాలిక్ డ్రెస్‌లో అదరగొట్టింది

# నిధి అగర్వాల్ పై హీరోలిద్దరు బరువైన బాధ్యత!

నిధి అగర్వాల్ చెప్పుకోవడానికి రెండు పెద్ద చిత్రాలు చేతిలో ఉన్న సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ తో కలిసి %-%హరిహర వీరమల్లు%-% అనే పీరియాడిక్ చిత్రంలో నటిస్తోంది. ఇందులో అమ్మడు బలమైన పాత్రే పోషిస్తుంది. ఈ సినిమా రిలీజ్ దాదాపు ఖాయమైనట్లే. మే 9న సినిమా రిలీజ్ అయ్యే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ పలుమార్లు వాయిదా పడిన నేపథ్యంలో? మే 9 మాత్రం పక్కాగా వచ్చేస్తుందని అంతా నమ్ముతున్నారు.

ఈ నేపథ్యంలో ఈ సినిమాకి సంబంధించిన ప్రచారం బాధ్యతలు నిధి అగర్వాల్ ఒంటి చేత్తో ఎత్తుకో వాల్సిందే. ఎందుకంటే పవన్ కళ్యాణ్ సినిమా ప్రచార కార్యక్రమాల్లో ఎలాగూ పాల్గొనరు. ఆయన కేవలం రిలీజ్ కి ముందు నిర్వహించే ప్రీ రిలీజ్ ఈవెంట్ కి మాత్రమే వస్తారు. పైగా ఇప్పుడు ఆయన ఉన్న బిజీ షెడ్యూల్ లో ఆ రోజు అయినా వస్తారా? రారా? అన్నది పెద్ద సందేహం. కాబట్టి ఆయన బాధ్యతలు కూడా నిధి అగర్వాల్ నెత్తిన వేసుకుని ప్రచారం చేయాల్సిందే. ఈ విషయంలో నిధి అగర్వాల్ నిర్మాతలకు సహకరిస్తుంది. కానీ నిధి అగర్వాల్ పక్కనే పవన్ కళ్యాణ్ కూడా ఉంటే? అది ఆమెకు కలిసొస్తుంది. ఆయన కూడా నిధి అగర్వాల్ గురుంచి మైక్ పట్టుకుని రెండు ముక్కలు మాట్లాడితే? అభిమానుల్లోకి వెళుంది. ఆదరణ పెరుగుతుంది. సంయుక్తా మీనన్ సహా కొంత మంది భామల విషయం లో పవన్ ఇలాంటి సహకారం గతంలో అందించిన సంగతి తెలిసిందే. మరి ఆ అదృష్టం నిధికి ఉందో? లేదో? మరోవైపు అమ్మడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో కలిసి రాజాసాబ్ లోనూ నటిస్తోంది. ఈ సినిమా కూడా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ అది జరగలేదు. ఇంకా సెట్స్ లోనే ఉంది. రిలీజ్ పై ఇంకా క్లారిటీ రాలేదు. ఈ సినిమా గురించి మాట్లాడే వేదిక దొరికనప్పుడల్లా? తనని తాను ఎలా ప్రమెట్ చేసుకోవాలో చూసుకుంటుంది. కానీ రాజాసాబ్ ప్రచార పరంగా ప్రభాస్ ఎక్కువగా భాగమయ్యే అవకాశం తక్కువగానే ఉందంటున్నారు. ప్రీరిలీజ్ కి తప్ప మిగతా కార్యక్రమాల్లో ఆయనా భాగం కాలేరు.



ఐశ్వర్య రాజేష్: గ్రేస్‌తో మెరుస్తున్న స్టైల్ ఐకాన్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com